# అనంత భూమి
ANANTHA BHOOMI TELUGU DAILY
దినపత్రిక

ANANTHAPURAM I PRAKASHAM I KURNOOL I AMARAVATHI I TIRUPATI I VISHAKAPATNAM I KADAPA I HYDERABAD I KARIMNAGAR I NIZAMABAD I NALGONDA I MAHBUBNAGAR I WARANGAL I KHAMMAM

ఎడిటర్ : కె. అనిల్‌కుమార్‌రెడ్డి సంపుటి : 15 సంచిక : 255 పేజీలు : 8 వెల : రూ. 2 email : ananthabhoomi2014@gmail.com గురువారం 20-02-2025



**రిపోర్టర్స్‌గా అవకాశం**

జర్నలిజంపై ఆసక్తి ఉన్నవారు నిజాలను నిర్భయంగా వెలికి తీయాలనే తపన అవినీతిని అంతమొందించాలనే తాపత్రయం ఉన్నవారికి సదావకాశం. నిత్యాన్వేషణ సమాజిక రాజకీయాలపై అవగాహన కలిగి ఉండి తగిన విద్యార్హతలు ఉన్న యువతి, యువకులు అర్హులైతే వెంటనే సంప్రదించగలరు. మీరు సంప్రదించవలసిన సెల్ నెంబరు :

సెల్ : 8143666346

email : ananthabhoomi2014@gmail.com


## సంధి చేసుకోవాల్సింది జెలెన్ స్కీ... యుద్ధం ఎందుకు మొదలుపెట్టావ్?

### : ఉక్రెయిన్ అధినేతపై భగ్గుమన్న ట్రంప్



అమెరికా **అనంతభూమి :** యుద్ధం పేరుతో రష్యా చేస్తున్న దాడులతో అపార ప్రాణ, ఆస్తి నష్టంతో ఉక్రెయిన్ అల్లల్లాడతున్న వేళ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆ దేశాధ్యక్షుడు జెలెన్ స్కీకి తలంటారు. రష్యాతో యుద్ధానికి ఉక్రెయినే కారణం అని మండిపడ్డారు. యుద్ధం మొదలుకాకముందే రష్యాతో జెలెన్ స్కీ ఒప్పందం చేసుకోవాల్సిందని ఫ్లోరిడాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వ్యాఖ్యానించారు. సౌదీలో మొదలైన శాంతి చర్చల్లో తమకు భాగస్వామ్యం కల్పించకపోవడంపై మిగతా 2 లో

## సీనియర్ల పేరు చెబితే వాయిదా వేస్తామా..?

### – న్యాయవాదిపై సుప్రీంకోర్టు ఫైర్



న్యూఢిల్లీ **అనంతభూమి :** సీనియర్ న్యాయవాది తమ కేసును వాదిస్తారని, ఈ నేపథ్యంలో సదరు కేసును వాయిదా వేయాలని కోరుతూ ఓ న్యాయవాది సుప్రీంకోర్టును అభ్యర్థించారు. ఆ సమయంలో అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. వివరాల్లోకి వెళ్తే.. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, ఉజ్వల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ముందు ఓ వివాదంపై కేసు వాదనకు వచ్చింది. సీనియర్ న్యాయవాది మిగతా 2 లో

## మిర్చిని...
# కొనుగోలు చేయండి..



### – కేంద్రానికి సీఎం వినతి

ఆమరావతి **అనంతభూమి :** ఏపీలో మిర్చి రైతుల దుస్థితిపై కేంద్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లేఖ రాశారు. కేంద్రం వెంటనే మిర్చిని కొనుగోలు చేయాలంటూ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు సీఎం లేఖ రాశారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద వెంటనే మిర్చిని కొనుగోలు చేయాలని కోరారు. మిర్చి రైతుల పరిస్థితి, మార్కెట్‌లో ధరల పతనంపై ఈ నెల14 వ తేదీన ఢిల్లీలో జరిగిన సమావేశం వివరాలను లేఖలో పేర్కొన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలను కూడా సమర్పించిందని వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా మార్కెట్ ఇంటర్వేన్షన్ పథకం కింద మొత్తం వ్యయంను కేంద్రమే భరించాలని ఈ సందర్భంగా సీఎం కోరారు. ఈ యేడాది మిర్చి విస్తీర్ణం పెరిగి ఉత్పత్తి కూడా అధికంగా ఉందని తెలిపారు. గతంలో ప్రత్యేక వెరైటీ మిర్చి క్వింటాల్ 20 వేల రూపాయలు ఉండగా నేడు ఆ ధర 13 వేలకు పడిపోయిందని పేర్కొన్నారు. సాధారణ రకం మిర్చి క్వింటాల్‌కు 11 వేల రూపాయలకు పడిపోయిందని వివరించారు. పలు దేశాలకు ఎగుమతి తగ్గడం వలన ఈ పరిస్థితి నెలకొందని వెల్లడించారు. రైతులు ధరలు పడిపోవడం వలన తీవ్ర ఆర్థిక నష్టాలకు గురవుతున్నారన్నారు. వెంటనే కేంద్ర మార్కెట్ ఇంటర్వేన్షన్ పథకం కింద కొనుగోళ్లు ప్రారంభించి రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖలో కోరారు. మిగతా 2 లో

## సవాళ్లు చేసిన కొడాలి నానికి...
# ఎందుకంత భయం

### – జగన్ వ్యాఖ్యలు చూసి వంశీ భార్య నవ్వుకున్నారు...
### కొడాలి నానికి ఎందుకంత భయం? : బుద్దా వెంకన్న
### – జగన్ పై బుద్దా వెంకన్న మరోసారి తీవ్ర విమర్శలు



ఆమరావతి **అనంతభూమి :** మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ పై టీడీపీ నేత బుద్దా వెంకన్న మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. నేడు మీడియాతో మాట్లాడుతూ... పిల్ల సైకో వంశీని పరామర్శించేందుకు పెద్ద సైకో వచ్చాడని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పోలీసులు ఎక్కడున్నా వారి బట్టలు మిగతా 2 లో

## జగన్ లెక్కలేకుండా...
# ప్రవర్తించారు



ఆమరావతి **అనంతభూమి :** ఈసీ ఆదేశాలను ఉల్లంఘిస్తూ వైసీపీ అధినేత జగన్ ఈరోజు గుంటూరు మిర్చియార్డులో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జగన్ పర్యటనపై మిగతా 2 లో

## శ్రీ కపిలేశ్వరస్వామి ఆలయంలో వైభవంగా...
# బ్రహ్మోత్సవాలు



తిరుపతి **అనంతభూమి :** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు బుధవారం ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. అర్చకుల వేదమంత్రోచ్చారణ, శంఖనాదాలు, శివనామస్మరణ మధ్య ధ్వజారోహణ ఘట్టం శాస్త్రోక్తంగా జరిగింది. పంచమూర్తులైన సోమస్కంధమూర్తి, కామాక్షి అమ్మవారు, వినాయక స్వామి, చండికేశ్వరస్వామి, వల్లి, దేవసేన సమేత సుబ్రమణ్యస్వామివారి ఉత్సవమూర్తుల సమక్షంలో నంది చిత్రంతో కూడిన వస్త్రాన్ని ధ్వజపటానికి చుట్టి ధ్వజస్తంభంపైకి అధిరోహింపచేశారు. ధ్వజారోహణంలో భాగంగా మొదట ధ్వజపటం అధిరోహణ, ఆ తరువాత ధ్వజస్తంభానికి అభిషేకం, బలి, నివేదన, దీపారాధన, ఉపచారాలు నిర్వహించారు. ఏడాదికోసారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ధ్వజారోహణం రోజున మాత్రమే ధ్వజస్తంభానికి మిగతా 2 లో

## జగన్ మాట్లాడటం...
# తేడాగా ఉంది

### : సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



ఆమరావతి **అనంతభూమి :** మగవాళ్ల అందం గురించి మరో మగాడైన వైఎస్ జగన్ మాట్లాడటం ఏదో తేడాగా ఉందని మాజీ మంత్రి, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మిగతా 2 లో

## కార్యకర్తల సమస్యలు తెలుసుకుని, వారికి అండగా...
# నిలబడాలి : లోకేశ్

### – ఇకపై నియోజకవర్గ పర్యటనల్లో ముందుగా కార్యకర్తలతో సమావేశం
### – తిరుపతి పర్యటనలో కార్యకర్తలు, నేతలతో లోకేశ్ సమన్వయ సమావేశం
### – ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేత



ఆమరావతి **అనంతభూమి :** తెలుగుదేశం పార్టీ కోటి సభ్యత్వాలతో అతిపెద్ద కుటుంబంగా మారిన సందర్భంలో కార్యకర్తే అధినేత అని స్పష్టం చేసిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్... తాను అన్న మాటలను ఆచరణలో పెట్టారు. కార్యకర్తే అధినేత అన్న మాటను మిగతా 2 లో

## తప్పకుండా మా ప్రభుత్వం...
# వస్తుంది : వైఎస్ జగన్



గుంటూరు జిల్లా **అనంతభూమి :** వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ బుధవారం గుంటూరు పర్యటనకు వెళ్లారు. అక్కడ మిర్చి యార్డ్ కు వెళ్లి రైతులను పరామర్శించారు. ఎన్నికల కోడ్ కారణంగా రాజకీయ సమావేశాలు, సభలకు అనుమతి లేదని, జగన్ గుంటూరు పర్యటనకు రావద్దని, ఈసీ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినా వాటిని జగన్ భేఖాతరు చేశారు. జగన్ రాక నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు జై జగన్ అంటూ వీరంగం సృష్టించారు.

**మిర్చి యార్డ్‌లో వైఎస్ జగన్ రెడ్డి కామెంట్స్.. :**

రైతులను పరామర్శించి.. వారితో మాట్లాడిన అనంతరం ప్రతిపక్ష నేతకు ప్రోటోకాల్ ఇవ్వటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరోపించారు. ఎన్నికల కోడ్ అంటూ కనీసం పోలీస్ అధికారులు లేకుండా చేశారని అన్నారు. రాష్ట్రంలో ఏ పంటకు కనీసం మద్దతు ధర లేదని, మిర్చి రైతుల పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. తమ ప్రభుత్వంలో అత్యధిక మద్దతు ధర ఇచ్చి రైతుల్ని ఆదుకున్నామని చెప్పారు. ఇప్పుడు రైతు సమస్యలపై మాట్లాడటానికి వస్తుంటే అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ "తప్పకుండా మా ప్రభుత్వం వస్తుంది.... ఆరోజు చంద్రబాబుకి కనీసం సెక్యూరిటీ లేకుండా చేయగలం.. సచివాలయానికి మిర్చి యార్డ్‌కు ఎంత దూరం ఉంది... రైతుల కష్టాలు కనీసం నీకు పట్టడం లేదు" అని జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. మిగతా 2 లో

# సంపాదకీయం

## నివేదికలే కానీ.. అమలు ఎక్కడ

విద్యా సంవత్సరంలో విద్యార్థులకు పరీక్షల కాలం వచ్చేసింది. ఒకవైపు పిల్లలకు పరీక్షల టెన్షన్ పెరుగుతుం టే, మరోవైపు వారి తల్లిదండ్రులలో మాత్రం టెన్షన్ రెండింతలవుతుంది. పిల్లల పరీక్షలతో పాటు, రాబోయే విద్యా సంవత్సరంలో ప్రత్యేకించి ప్రయివేట్ పాఠశాలల్లో చెల్లించాల్సిన ఫీజులపై ఆందోళనతో పేరెంట్స్ ఇప్పటి నుండే సతమతమవుతున్నారు. ఈ టెన్షన్లు ఏటా షరామామూలే అయినా ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్ర ణ కోసం ముందడుగు వేస్తుండడంతో పేరెంట్స్ కొంత ఆశాదృక్పథంతో ఉన్నారు. ప్రయివేట్ పాఠశాలల్లో అడ్డూ అదుపు లేని ఫీజుల కట్టడి కోసం విద్యా కమిషన్ చేసిన సిఫార్సులను చట్టం రూపంలో తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తుందనే వార్తలు కాస్త ఊరట కలిగిస్తున్నాయి. విజ్ఞానం, విలువల కంటే మార్కులకే ప్రాధాన్యితిస్తున్న ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో ప్రయివేట్ స్కూళ్లకు ఆదరణ పెరి గింది. తమ కంటే తమ పిల్లల భవిష్యత్ మరింత మెరుగ్గా ఉండాలని కోరుకునే తల్లిదండ్రులు, వారికి తామిచ్చే ప్రధానమైన ఆస్తి మంచిగా చదివించడమే అనే భావనతో ఎంత ఖర్చుకైనా వెనుకాడడం లేదు. ఈ బలహీనతను ఆసరాగా చేసుకొ ని కొన్ని ప్రయివేట్ పాఠశాలలు ముక్కుపిండి అధిక ఫీజులు వసూలు చేస్తున్న ఘటనలు నిత్యం వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఉన్న సుమారు 11,500 ప్రయివేట్ స్కూళ్లల్లో ఫీజుల నియంత్రణ కోసం మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి నేతృత్వంలోని విద్యా కమిషన్ 'తెలంగాణ ప్రయివేట్ అన్ఎయిడెడ్ స్కూల్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ ముసాయిదా బిల్లు-2025' పేరిట జనవరి 24న పలు సిఫా ర్సులతో ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఈ బిల్లును చట్టం చేయాలని ప్ర భుత్వ వర్గాలు యోచిస్తున్నట్టు వార్తలు రావడం స్వాగతించాల్సిన పరిణామం. మౌలిక వసతులు లేమితో ఇరుకైన భ వనాల్లో, క్రీడా ప్రాంగణాలు లేకుండా తరగతి గదుల్లో పరిమితికి మించి విద్యార్థుల తో బోధన సాగిస్తున్న ప్రయివేట్ పాఠశాలల్లో విద్యావ్యవస వ్యాపార వస్తువుగా మారిన నేపథ్యంలో ఈ కమిషన్ అనేక సూచనలు చేసింది. పే స్కూల్స్, టెక్నో స్కూల్స్, ఇంటర్నేషనల్, ఈ-టెక్నో, ఒలంపియాడ్ వంటి ఆకర్షణీయమైన పేర్లతో భారీగా ఫీజులు వసూలు చేస్తున్న విద్యా సంస్థలను కట్టడి చేయడానికి విద్యా కమిషన్ క్షేత్రస్థాయిలో పలు విద్యా సంస్థల యాజమాన్యాలతో, పేరెంట్స్ కమిటీలతో, విద్యావేత్తలతో, నిపుణులతో చర్చించడమే కాక, ఇతర రాష్ట్రాల్లోని విధి విధానాలను కూడా పరిశీలించి ప్రభుత్వానికి విలువైన సూచనలను అందించింది. రాష్ట్రంలోని ప్ర యివేట్ విద్యాసంస్థలు వాటి స్థాయిని బట్టి ఏడాదికి రూ.10 వేల నుండి రూ.20 లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నట్టు ఈ కమిటీ దృష్టికి వచ్చింది. గతంలో ఫీజుల ని యంత్రణ కోసం ప్రభుత్వం జీవో జారీ చేసి నా న్యాయపరమైన సమస్యలతో ప్రక్రియ ఆగిపోవడంతో ప్రయివేట్ పాఠశాలల ఆగడాలకు అంతే లేకుండా పోయిందని, గతం లో తిరుపతిరావు కమిటీ సిఫార్సులను ప్ర యివేట్ పాఠశాలలు తుంగలో తొక్కుతు న్నా పర్యవేక్షణ కరువైందని, విద్యా కమిటీని బంధనలను విద్యా సంస్థలు అటకెక్కించినా అడిగే నాథుడే లేరని గుర్తించిన కమి షన్ ప్రభుత్వానికి సలహాలు, సూచనలు చేసింది. తెలంగాణలో ప్రయివేట్ పాఠశాలలు అధికంగా వసూలు చేస్తున్న ఫీజుల ని యంత్రణకు ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో ఒక రెగ్యులేటరీ కమిషన్, జిల్లా స్థాయిల్లో ప్రత్యేక రెగ్యులేటరీ కమిషన్లు ఏర్పాటు చేసి వాటికి చట్టబద్ధత కల్పించాలనే ప్రధానమై న సిఫార్సు చేసింది. రాష్ట్ర స్థాయి కమిషన్ చైర్మన్గా సుప్రీం కోర్టు/హై కోర్టు రిటైర్డ్ జడ్జి లేదా రిటైర్డ్ ఐఏఎస్ అధికారిని నియమించాలని చెప్పింది. పాఠశాల యాజమా న్యాల ప్రతినిధులను, రిటైర్డ్ ప్రొఫెసర్లను, విద్యావేత్తలను, విద్యా శాఖలో పనిచేసి రిటైర్డ్ అయిన ఉన్నతాధికారిని, ఒక చార్టెర్డ్ అకౌంటెంట్ను సభ్యులుగా నియమించా లి. గ్రేటర్ పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాల్లోని పాఠ శాలల ఫీజులను స్టేట్ ఫీజు రెగ్యులేటరీ కమిషన్, మిగత జిల్లాల్లో ఫీజుల ఖరారు కోసం కలెక్టర్ ఆధ్వర్యంలో డీఎఫ్ఆర్సీ ఏర్పాటు చేసి బాధ్యతలు అప్పగించాలని కమిషన్ చెప్పింది. ప్రయివేట్ పాఠశాలలను 5 కేటగిరీలు గా విభజించి, వాటికి వేర్వేరు ఫీజులు ఖ రారు చేయాలని కమిషన్ సూచించింది. ఆయా పాఠశాలలకు ఉన్న స్థలం, ప్రయోగశాలలు, కంప్యూటర్ ల్యాబ్, డైనింగ్ హా ళ్లు, క్రీడా స్థలం, ఇతర సౌకర్యాల ఆధారం గా కేటగిరీలు, ఫీజులు నిర్ధారించాలని కమిషన్ పేర్కొంది. ఖరారు చేసిన ఫీజుల వివ రాలను పాఠశాల వెబ్సైట్లలో పెట్టి అంతే తీసుకోవాలి. మేనేజ్మెంట్లు అడ్మిషన్ ఫీజులు వసూలు చేయకుండా, ట్యూషన్ ఫీజును మాత్రమే తీసుకోవాలని కీలకమై న సిఫార్సు చేసింది. ఎప్పటికప్పుడు ఫీజులకు సంబంధించిన ఆడిట్ నివేదికలను కూడా బహిర్గతం చేయాలని కమిషన్ కీలక సూచన చేసింది. నిర్దేశించిన ఫీజు కంటే అధికంగా వసూ లు చేసే విద్యా సంస్థలపై వెంటనే విచారణ జరిపి మొదటిసారి రూ.లక్ష జరిమానా వి ధించాలి. రెండోసారి ఆ సంస్థ నుండి అదే తప్పిదం పునరావృతమైతే రూ.2 లక్షలు, మూడోసారి రూ.5 లక్షల జరిమానా వే యాలి. అయినా మార్పు రాకపోతే ఆ పా ఠశాల అనుమతులను రద్దు చేయాలనే క ఠినమైన సిఫార్సులను కమిషన్ ప్రభుత్వానికి సూచించింది. పాఠశాలలో ఉండే గ్రం థాలయం, ల్యాబ్స్, కంప్యూటర్ ల్యాబ్ సౌ కర్యాలతో పాటు టీచర్ల విద్యార్హతలు, పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల సంఖ్య, పాఠశాల నిర్వహణకు అయ్యే ఖర్చుల ఆ ధారంగా ఫీజులు ఉండాలని కమిషన్ స్ప ష్టం చేసింది. అధికంగా ఫీజులు వసూలు చేసే అంశమే కాకుండా విద్యా ప్రమాణాలను పరిరక్షించడం, ఉపాధ్యాయుల సా మర్థ్యం పెంపు, పాఠశాలలపై పర్యవేక్షణ, తనిఖీలు చేపట్టడం, విద్యా హక్కు చట్టం అమలు వంటి అధికారాలను కూడా కమిటీలకు ఇవ్వాలని కమిషన్ సూచించింది. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలుగు రాష్ట్రా ల్లో ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్లో ప్రయివేట్ పాఠశాలలపై సరైన నిఘా లేకపోవడంతో ఫీజులపై కట్టడి లేకుండా పో యింది. ఉదాహరణకు దేశంలోని ఒక ప్ర ముఖ విద్యా సంస్థ ఉత్తరాది రాష్ట్రాల్లో వ సూలు చేసే ఫీజుల కంటే, హైదరాబాద్లోని తమ ఫ్రాంచైజీలలో అధిక ఫీజులు వసూలు చేస్తోంది. పిల్లల అడ్మిషన్ల కోసం ప్రయివేట్ స్కూళ్లకు వెళ్తే తల్లిదండ్రులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తూ ఇబ్బందులు పె ట్టే పద్ధతికి స్వస్తి పలకాలి. ఇప్పటికే అధిక ఫీజుల నియంత్రణతో పాటు విద్యాసంస్థ ల్లో సంస్కరణల కోసం మధ్యప్రదేశ్, గుజ రాత్ ప్రభుత్వాలు చేసిన చట్టాలు సత్ఫలితాలిస్తుండడంతో వాటిని కూడా పరిగణ లోకి తీసుకోవాలి. తెలంగాణ ప్రభుత్వం విద్యారంగంలో సమస్యల పరిష్కారానికి, సంస్కరణల కోసం 2024 జులైలో మం త్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీ తక్క ఆధ్వర్యంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసి పలు చర్యలు చేపట్టింది. అందరికీ అందుబాటులో ఉండాల్సిన విద్య కార్పొరేటర్ల చేతిలో ఒక వ్యాపార వస్తువుగా మారిపోవడం దురదృష్టకరం. ప్ర స్తుత పరిస్థితుల్లో చదువును కొనలేక, చదువుకోలేక ఇబ్బందులు పడుతున్న పేద, మ ధ్య తరగతి వర్గాలకు ఉపశమనం కలిగించేలా ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజుల ని యంత్రణకు, విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం రాష్ట్రంలో ప్రత్యేక చట్టం చేయా ల్సిన ఆవశ్యకత ఉంది. విద్యా కమిషన్ నివేదికపై మంత్రివర్గ ఉపసంఘం చర్చించి రా బోయే విద్యా సంవత్సరం ఆరంభం నాటి కే ఒక చట్టాన్ని తయారుచేస్తే ప్రయివేట్ పాఠశాలల దాష్టీకాల నుండి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు విముక్తులవుతారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దనే విద్యా శాఖ కూడా ఉండడంతో ప్రయివేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల కట్టడికి, విద్యా వ్యవ స్థలో సంస్కరణలకు ఆయన ప్రత్యేక చొర వ తీసుకొని చట్టం రూపొందించి వీలైనంత త్వరగా అమలు చేస్తారని ఆశతో ఎదురు చూస్తున్నా

# కార్యకర్తల సమస్యలు తెలుసుకుని, వారికి అండగా...

శిరసావహిస్తూ... తన తిరుపతి నియోజకవర్గ పర్యటనలో ముందుగా పార్టీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఇకపై ఏ నియోజకవర్గ పర్యటనకు వెళ్లినా మొదట కార్యకర్తలతో భేటీ కావాలని మంత్రి నారా లోకేశ్ నిర్ణయించుకున్నారు. బాబు ష్యూరిటీ- భవిష్యత్ కు గ్యారెంటీ, పార్టీ సభ్యత్వం, ఓటర్ వెరిఫికేషన్, మన టీడీపీ యాప్ లో ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలు, నాయకులతో ఎక్కువ సమయం కేటాయించనున్నారు. అందులో భాగంగానే నేడు తిరుపతిలో పర్యటిస్తున్న మంత్రి నారా లోకేశ్... ముందుగా టీడీపీ కార్యాలయంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జ్ లతో పాటు బాబు ష్యూరిటీ-భవిష్యత్ కు గ్యారెంటీ, మన టీడీపీ యాప్, సభ్యత్వ నమోదులో ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని అభినందించారు. ఈ సందర్భంగా కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను పరిష్కరించి అండగా ఉంటానని వారికి భరోసా ఇచ్చారు.

**పనిచేసే వారిని ప్రోత్సహిస్తా :**

పార్టీని బలోపేతం చేసేందుకు నేను సగం రోజు మీతో గడుపుతున్నాను. పార్టీ, ప్రభుత్వం రెండూ అనుసంధానమై ముందుకు పోవాల్సిన అవసరం ఉంది. పార్టీలో నూతనంగా క్లస్టర్, యూనిట్, బూత్ విధానాన్ని తీసుకురావడం జరిగింది. గతంలో నేను పాదయాత్ర చేసినప్పుడు.. అన్నా నేను కష్టపడ్డాను.. నన్ను గుర్తించడం లేదని చాలా మంది నాతో చెప్పారు. సీనియర్లు, జూనియర్లను సమానంగా గౌరవిస్తా, పనిచేసే వారిని ప్రోత్సహిస్తా. పార్టీ లేకపోతే మనం ఎవరూ లేము అని గుర్తుంచుకోవాలి. ఇవాళ మనకు సమాజంలో గౌరవం లభిస్తోందంటే అందుకు కారణ తెలుగు దేశం పార్టీనే.

**కార్యకర్తల సమస్యలు తెలుసుకుని, వారికి అండగా నిలబడాలి :**

ఎన్నికల్లో గెలిచాం, తిరుగులేదనే ధోరణి సరికాదు. నిత్యం ప్రజల్లో ఉండాలి. మంగళగిరిలో నేను 91వేల మెజార్టీతో గెలిచా. నాకు ఎంత పని ఒత్తిడి ఉన్నా మంగళగిరి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నా. బాధ్యత పెరిగింది. కార్యకర్తల సమస్యలు తెలుసుకుని, వారికి అండగా నిలబడాలి. అలకలు మానుకుని నాయకులు సమిష్టిగా పనిచేయాలి. గత ఐదేళ్లలో మనం అనేక కష్టాలు ఎదుర్కొన్నాం. అక్రమ కేసులు పెట్టారు, లాఠీఛార్జి చేశారు. అవన్నీ మర్చిపోకూడదు.

**వైసీపీ దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి :**

పార్టీ ఏ కార్యక్రమం పిలుపునిచ్చినా కలిసికట్టుగా పనిచేయాలి. ప్రజల్లోకి తీసుకెళ్లాలి. గ్రూప్ రాజకీయాలకు దూరంగా ఉండాలి. వైసీపీ నేతలు రెడ్ బుక్ గురించి మాట్లాడుతున్నారు. వైసీపీ నాయకులు ప్రజలను, మనల్ని ఇబ్బంది పెట్టారు. తప్పుచేసిన వారిని పద్ధతి ప్రకారం చట్టపరిధిలో శిక్షిస్తాం. వైసీపీ దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి

**కార్పొరేటర్ల తో సమావేశమైన నారా లోకేశ్ :**

కార్యకర్తలతో సమావేశం అనంతరం మంత్రి నారా లోకేశ్ తిరుపతి నగర కార్పొరేటర్లతో సమావేశం అయ్యారు. వార్డుల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు.

# తప్పకుండా మా ప్రభుత్వం...

కాగా ఏపీలో కృష్ణా, గుంటూరు జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉందని రాజకీయ నేతలు ఎలాంటి సభలు, సమావేశాలు నిర్వహించరాదని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో జగన్ గుంటూరు పర్యటన కోసం మంగళవారం ఈసీకి అనుమతి కోరారు. అందుకు ఈసీ నిరాకరించింది. ఎన్నికల కోడ్ అమలులో ఉందని పర్యటించవద్దని ఆదేశించింది. ఈసీ ఆదేశాలను జగన్ ఉల్లంఘించి.. బుధవారం గుంటూరులో పర్యటించారు. యార్డ్లోకి వస్తే కేసులు నమోదవుతాయని గుంటూరు జిల్లా కలెక్టర్ హెచ్చరించినా వాటిని జగన్, వైఎస్సార్సీపీ నేతలు పట్టించుకోలేదు. అధికారుల ఆదేశాలు లెక్కచేయకుండా జగన్ గుంటూరు మిర్చి యార్డ్కు వెళ్లారు. ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో మిర్చి యార్డులో రాజకీయ ఫోటోలు, ఫ్లెక్సీలు, సమావేశాలు నిర్వహించడం నిషేధం అంటూ అధికారులు మైకులో ప్రచారం చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామంటూ ఎన్సౌన్ మెంట్ చేశారు. అయితే జగన్ పర్యటన జరిపేందుకు పార్టీ నేతలు ఏర్పాట్లు చేశారు. ఎలాగైనా జగన్ గుంటూరు పర్యటనకు వస్తారని ఆ పార్టీ నేతలు స్పష్టం చేశారు.




# జగన్ మాట్లాడటం...

వ్యంగ్యంగా అన్నారు. వల్లభనేని వంశీ, కొడాలి నాని, దేవినేని అవినాష్ల అందాలు వైఎస్ జగన్ ఎప్పుడు చూశాడని ఆయన సందేహం వ్యక్తం చేశారు. జగన్ కంటే అవినాష్ రెడ్డి అందంగా ఉంటాడని వైసీపీ వాళ్లే మాట్లాడుకుంటున్నారని పేర్కొన్నారు. బుధవారం అమరావతిలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. వైఎస్ జగన్మోహన్ రెడ్డి మిర్చి రైతుల పరామర్శకు వెళ్లాడా? లేక మిరపకాయల దొంగతనానికి వెళ్ళాడా? అని ఆయన ప్రశ్నించారు. వైఎస్ జగన్ వెంట వెళ్లిన లేళ్ల అప్పిరెడ్డి 14 టిక్కీల మిర్చి బస్తాలు ఎత్తికుపోయారని ఆరోపించారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో చదువుతూ, తండ్రికి బంగారు నగల దుకాణం ఉండి కూడా.. 3 అంతస్తుల మేడ ఉన్న ఓ పిల్ల చేత అమ్మఒడి రాలేదంటూ మంగళవారం పేటీఎమ్ బ్యాచ్తో డ్రామాలాడించావంటూ వైఎస్ జగన్పై నిప్పులు చెరిగారు. మొన్నీమధ్య వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో బుల్లి రాజు అనే చైల్డ్ ఆర్టిస్ట్ బాగా యాక్ట్ చేశాడని పేరొచ్చిందని.. సినిమాలకు చైల్డ్ ఆర్టిస్టుల కొరత ఉందని దర్శకులు అంటుంటే.... వారిని ట్రైన్ చేసే పనిలో వైసీపీ పేటీఎం బ్యాచ్ ఉందా? అంటూ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సందేహం వ్యక్తం చేశారు. తన ప్రభుత్వ హయాంలో వ్యవసాయ శాఖను మూసేసి.. ఎన్నో దారుణాలకు వైఎస్ జగన్ ఒడికట్టాడని మండిపడ్డారు. రైతులు కష్టాల్లో ఉంటే.. రౌడీలను వెంట పెట్టుకుని పోయి.. 14 మిర్చి టిక్కీలు దొంగతనం చేయిస్తావా? అంటూ మాజీ సీఎం వైఎస్ జగన్ను నిలదీశారు. ఇప్పటికైనా డ్రామాలు ఆపించాలంటూ వైఎస్ జగన్కు ఆయన సూచించారు. ఎండు మిర్చికి కనీస మద్దతు ధర రూ. 7 వేలు నిర్ణయించింది మీరు కాదా అంటూ మాజీ సీఎం వైఎస్ జగన్కు ప్రశ్న సంధించారు. మిర్చి రైతులకు, వ్యవసాయ రంగానికి జగన్ చేసిన నష్టంపై మాజీ వ్యవసాయ మంత్రులు కాకాణి గోవర్ధన్ రెడ్డి కానీ.. కురసాల కన్నబాబు కానీ వీరిద్దరులో ఎవరు వచ్చినా.. తాను చర్చకు సిద్ధమని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సవాల్ విసిరారు. గత ప్రభుత్వ హయాంలో ఎండు మిర్చికి నల్ల తామర తెగులు వచ్చినప్పుడు సీఎం వైఎస్ జగన్ ఎందుకు బయటకు రాలేదని సోమిరెడ్డి ప్రశ్నించారు. ఓ వైపు వేసవి కాలం.. మామిడి కాయలు కాచే కాలం. దీంతో తెలుగు రాష్ట్రాల్లో మామిడి పచ్చళ్ల పట్టుకుంటారు. అదీకాక.. కారానికి భారీగా ఉంది. అయినా.. ఎండు మిర్చి ధర పతనం అంచుకు చేరింది. కనీస మద్దతు ధర సైతం వారికి దక్కడం లేదు. దీంతో మిర్చి రైతులు తీవ్ర ఆందోళన చెందుతోన్నారు. అలాంటి వేళ.. గుంటూరు మిర్చి యార్డ్లో రైతులను పరామర్శించాలని మాజీ సీఎం వైఎస్ జగన్ నిర్ణయించారు. మరోవైపు పలు జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతోన్నాయి. దీంతో ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. ఈ సమయంలో వైఎస్ జగన్ గుంటూరు పర్యటనకు ఈసీ అనుమతి ఇవ్వలేదు. అయినా.. వైఎస్ జగన్ బుధవారం ఉదయం మిర్చి యార్డ్కు వెళ్లారు. ఆ సమయంలో రైతులను పరామర్శించి రైతులకు ధైర్యం చెప్పారు. అంతేకాదు.. ఎండు మిర్చికి కనీస మద్దతు ధర కల్పించేలందంటూ చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు. ఈ నేపథ్యంలో టీడీపీ సీనియర్ నేతలు.. జగన్ వ్యాఖ్యలపై తమదైన శైలీలో స్పందించారు. ఆ క్రమంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై విధంగా స్పందించారు.

# జగన్ లెక్కలేకుండా...

ఏపీ మంత్రులు విమర్శలు గుప్పిస్తున్నారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ... మిర్చియార్డు పర్యటనతో జగన్ కొత్త డ్రామాకు తెరలేపారని ఎద్దేవా చేశారు. గుంటూరు పర్యటనకు అనుమతి లేదని ఈసీ చెప్పినా... జగన్ లెక్కలేకుండా ప్రవర్తించారని మండిపడ్డారు. జగన్ పాలనలో 14 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని... రైతుల గురించి మాట్లాడే అర్హత జగన్ కు లేదని అన్నారు. దళితుడిపై దాడి చేసిన వల్లభనేని వంశీని జగన్ పరామర్శించడం సిగ్గుచేటని రవీంద్ర విమర్శించారు. పోలీసులను, అధికారులను భయపెట్టే విధంగా జగన్ మాట్లాడారని మండిపడ్డారు. ఐదేళ్లపాటు జగన్ దుర్మార్గ పాలనను తట్టుకోలేకపోయిన జనాలు... ఆయనకు కేవలం 11 సీట్లు మాత్రమే ఇచ్చారని ఎద్దేవా చేశారు. జగన్ కు రెడ్ బుక్ భయం పట్టుకుందని అన్నారు. రెడ్ బుక్ పేరు వింటేనే వైసీపీ నేతలు భయపడిపోతున్నారని చెప్పారు. గుడివాడ టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనపై ఫిర్యాదు చేసిన సత్యవర్ధన్ ను వంశీ అనుచరులు బెదిరించి తీసుకెళుతున్న వీడియోలు బయటకు వచ్చాయని తెలిపారు. మద్యం దందాల్లో లక్ష కోట్లు తాడేపల్లి ప్యాలెస్ కు తరలించారని ఆరోపించారు. జగన్ లిక్కర్ దందా వల్ల లక్షల మంది లివర్, కిడ్నీ వ్యాధుల బారిన పడ్డారని మండిపడ్డారు. దోపిడీ కోసం జగన్ మద్యం పాలసీ తీసుకొస్తే... తాము ప్రజల ఆరోగ్యం కోసం కొత్త మద్యం పాలసీ తీసుకొచ్చామని తెలిపారు.

# తెలంగాణలో ఉప ఎన్నికలు రావడం ఖాయం

## : కేసీఆర్ కీలక వ్యాఖ్యలు



హైదరాబద్ : తెలంగాణలో ఉప ఎన్నికలు రావడం తథ్యమని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర రావు పేర్కొన్నారు. ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాద్లోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మనం తప్పకుండా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఒక్కసారి ఓడిపోయినంత మాత్రాన బీఆర్ఎస్కు ఏమీ కాదని స్పష్టం చేశారు. తెలంగాణ అస్థిత్వ పార్టీ బీఆర్ఎస్ అని ఆయన ఉద్ఘాటించారు. గత గాయాల నుండి కోలుకున్న తెలంగాణను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మళ్లీ అదే స్థితికి తీసుకువెళుతోందని విమర్శించారు. తెలంగాణ మరోసారి దోపిడీ, వలసదారుల బారిన పడకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. తెలంగాణ ప్రజల శాశ్వత విజయమే బీఆర్ఎస్ లక్ష్యమని కేసీఆర్ పునరుద్ఘాటించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క గ్రాఫ్ రోజురోజుకూ పడిపోతోందని అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ మళ్లీ గెలవదని ఆయన జోస్యం చెప్పారు. ప్రస్తుత ఈ ముఖ్యమంత్రిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని, ఇంత త్వరగా ఆయనపై వ్యతిరేకత వస్తుందని ఊహించలేదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి సంవత్సరం ఆదాయం పెంచుకుంటూ వెళ్లామని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు కూడా అదే అధికారులు ఉన్నారని, కానీ ప్రభుత్వం వారితో సరిగ్గా పని చేయించుకోవడం లేదని విమర్శించారు. ఏప్రిల్ 10వ తేదీ నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని, జిల్లా కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# సవాళ్లు చేసిన కొడాలి నానికి...

ఊడదిస్తానని చెప్పడం జగన్ సైకో నైజాన్ని మరోసారి బయట పెట్టిందని దుయ్యబట్టారు. రేపు జగన్ తన పిల్లలను కలవాలన్నా కూడా అదే పోలీసుల అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని బుద్దా వెంకన్న గుర్తు చేశారు. వంశీని కలిసిన జగన్... నందిగం సురేశ్ ను ఇలా ఎందుకు కలవలేదని ప్రశ్నించారు. ఇక కొడాలి నాని, వల్లభనేని వంశీ, దేవినేని అవినాశ్ అంటే చంద్రబాబుకు అసూయ అని చెప్పడం నవ్వు తెప్పిస్తుందన్నారు. అందుకే జగన్ వ్యాఖ్యలు చూసి వంశీ భార్య అక్కడే నవ్వుకున్నారని, కావాలంటే వీడియో చూసుకోవాలని తెలిపారు. కొడాలి నాని నిన్న జగన్తో వచ్చి... మళ్లీ అప్పుడే వెళ్లిపోయారని, సవాళ్లు చేసిన నానికి ఎందుకంత భయం అని ప్రశ్నించారు. గుడివాడలో కొత్త అభ్యర్థి చేతిలో కొడాలి నాని ఓడిపోయినా సిగ్గు రాలేదా అని దుయ్యబట్టారు. వంశీ, నానిలను నిజంగా లోపల వేయాలంటే నెల్లోనే జైలుకు పంపే వాళ్లమన్నారు. విజయవాడలో బీభత్సం సృష్టించాలని జగన్ ప్లాన్ చేశారని ఆరోపించారు. జగన్ హయాంలో అదే పోలీసులను వాడుకుని మా వాళ్లపై అక్రమ కేసులు పెట్టించారని, ఇప్పుడు అదే పోలీసుల సంగతి చూస్తానని ఆయన బెదిరించడం ఏంటని మండిపడ్డారు. ఈసారి పులివెందులలో కూడా జగన్ ఓటమి ఖాయమని బుద్దా వెంకన్న పేర్కొన్నారు. వంశీ, నాని వ్యాఖ్యల వల్లే వైసీపీకి నష్టం జరిగిందని, స్వయంగా ఆ పార్టీ వాళ్లే అంటున్నారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో లా అండర్ కంట్రోల్లో ఉందన్నారు. ఇప్పుడు ఇది చెడగొట్టడమే లక్ష్యంతో జగన్ కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వంశీని పరామర్శించిన జగన్ చరిత్రహీనుడిగా మిగిలారన్నారు. వంశీ రౌడీయిజం, బూతుల గురించి జగన్ కు తెలియదా అని ప్రశ్నించారు. వంశీ, కొడాలి నాని, అవినాశ్ ల దాడులు, బూతులను జగన్ సమర్థించారని మండిపడ్డారు. ఇప్పుడైనా జగన్ ప్రజలకు మేలు చేసేలా పని చేయాలని హితవు పలికారు. వంశీ, కొడాలి నానిల నోటి దూల వల్ల ఎంతో మంది ఇబ్బందులు పడ్డారన్నారు. ఇప్పుడు వాళ్లిద్దరి పాపం పండిందని... చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. తాము వాళ్లలాగా చట్టవిరుద్ధంగా పని చేయబోమని, అధికారమదంతో వాగిన వారంతా జైలుకి వెళ్లక తప్పదని బుద్దా పేర్కొన్నారు.

# శ్రీ కపిలేశ్వరస్వామి ఆలయంలో



విశేషంగా అభిషేకం చేస్తారని అర్చకులు తెలిపారు. ఆలయ ప్రధానార్చకులు మణివాసన్ గురుకుల్ మీడియాతో మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో భాగంగా 10 రోజులపాటు ఉదయం 7 నుంచి 9 గంటల వరకు, రాత్రి 7 నుంచి 9 గంటల వరకు వాహనసేవలు జరుగుతాయని తెలిపారు. ఈనెల 26న శివరాత్రి పర్వదినం విశేషంగా జరుగనుందని చెప్పారు. 27న కల్యాణోత్సవం, 28న త్రిశూల స్నానం, ధ్వజావరోహణం జరుగనున్నాయని వివరించారు. అనంతరం పల్లకీ ఉత్సవం నిర్వహించారు. పల్లకీపై స్వామి, అమ్మవారు తిరుపతి పురవీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో దేవేంద్ర బాబు, ఏఈవో సుబ్బరాజు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అర్చకులు ఉదయ గురుకుల్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సంధి చేసుకోవాల్సింది జెలెన్ స్కీ..

జెలెన్ స్కీ తీవ్ర అసంతృప్తిగా ఉన్నారు. అయితే చర్చల్లో ఉక్రెయిన్ కు చోటు కల్పించకపోవడంపై వస్తున్న విమర్శలను ట్రంప్ కొట్టిపారేశారు. చర్చల నుంచి ఉక్రెయిన్ ను పక్కకు తప్పించలేదని... చర్చల్లో ఆ దేశం కూడా ఉంటుందని స్పష్టం చేశారు. జెలెన్ స్కీ నే యుద్ధం ముగించాల్సిందని... మూడేళ్లుగా ఉక్రెయిన్లో ఉంటున్న ఆయన ఏం చేశారని ట్రంప్ ప్రశ్నించారు. జెలెన్ స్కీ నేతృత్వంలో ఉక్రెయిన్ తీవ్ర విధ్వంసానికి గురైందని... ప్రస్తుతం ఆ దేశంలో జెలెన్ స్కీకి ప్రజల మద్దతే లేదన్నారు. ఉక్రెయిన్ లో ఎన్నికలు జరపాలని, కేవలం 4 శాతం ప్రజలే జెలెన్ స్కీకి మద్దతు పలుకుతున్నారని పేర్కొన్నారు. యుద్ధం ద్వారా జరుగుతున్న ప్రాణ నష్టాన్ని తాను నివారించగలనని... ఆస్తుల విధ్వంసాన్ని ఆపగలనని... ఉక్రెయిన్ పోగొట్టుకున్న భూమినంతా ఇప్పించగలనని ట్రంప్ పేర్కొన్నారు.

# సీనియర్ల పేరు చెబితే వాయిదా

హరీశ్ సాల్వే ఈ కేసును వాదిస్తారని, దీని కోసం నాలుగు వారాల గడువు ఇవ్వాలని న్యాయవాది కోర్టును కోరారు. ప్రస్తుతం సాల్వే విదేశాల్లో ఉన్నారని, అక్కడ నుంచి తిరిగి వచ్చిన తర్వాత భౌతికంగా ఆయన కేసును వాదించనున్నట్లు చెప్పారు. ఆ సమయంలో సుప్రీం ధర్మాసనం సీరియస్ అయ్యింది. సీనియర్ న్యాయవాది పేరు చెబితే మేం కేసును వాయిదా వేస్తామన్న భ్రమలో ఉన్నావా అని కోర్టు ప్రశ్నించింది. బార్లో ఉన్న లాయర్ల ప్రవర్తన మారాలని కోర్టు తెలిపింది. సీనియర్ల పేరు చెప్పినంత మాత్రాన కేసును వాయిదా వేయమని కోర్టు పేర్కొన్నది. అయితే చివరకు న్యాయవాది వినతిని స్వీకరించిన సుప్రీం ధర్మాసనం ఈ కేసును వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ఇటీవల ఓ న్యాయవాది తన కారులో నుంచి కోర్టు కేసును వాదించిన సమయంలో సుప్రీం అతన్ని నిలదీసింది. న్యాయపరమైన అంశాల్లో హుందాతనంతో వ్యవహరించాలని కోర్టు చెప్పింది.

# మిర్చిని...



**మోదీ, అమిత్ షాలకు కృతజ్ఞతలు తెలిపిన సీఎం చంద్రబాబు :**

గతేడాది ప్రకృతి వైపరీత్యాలతో అతలాకుతలమైన ఏపీకి కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేతృత్వంలోని హై లెవల్ కమిటీ రూ.608.08 కోట్లు మంజూరు చేయడం తెలిసిందే. దీనిపై సీఎం చంద్రబాబు స్పందించారు. ఏపీ ప్రజల తరఫున ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర హోం మంత్రి అమిత్ షాకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. ప్రకృతి విపత్తు బాధిత రాష్ట్రాలకు ప్రకటించిన రూ.1554.99 కోట్లలో ఏపీకి రూ.608.08 కోట్లు కేటాయించినందుకు ధన్యవాదాలు అంటూ చంద్రబాబు సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఈ మేరకు కేంద్ర హై లెవల్ కమిటీ ప్రకటనను కూడా పంచుకున్నారు.

## వైసీపీలో సంతోషమేనా...

విజయవాడ, : మొన్నటి ఎన్నికలలో గెలిచి చంద్రబాబు ఇబ్బంది పడుతున్నారనిపిస్తుంది. ఓడి జగన్ ఆనందంగా ఉన్నారనిపిస్తోంది. ఎందుకంటే రాజకీయాలు తెలిసిన వారు ఎవరైనా ఏపీలో ప్రస్తుత పరిస్థితులు ఖజానాలో ఉన్న సొమ్ములు చూస్తే ఓడిపోయి జగన్ ఖుషీగా ఉన్నారని చెప్పకతప్పదు. అదే గెలిచి చంద్రబాబు ఆనందంగా ఎంత మాత్రం లేరని కూడా అంతే రీతిలో చెప్పవచ్చు. కేంద్ర ప్రభుత్వాన్ని శాసించే పరిస్థితి ఉన్నా ఆ పరిస్థితి ఏపీలో ఏ పార్టీ నేతలకు లేదు. ఎవరి ఇబ్బందులు వారివి. పార్టీకి రాజకీయంగా ప్రయోజనం దక్కాలంటే బీజేపీతో కలసి నడవక తప్పని పరిస్థితి చంద్రబాబుది. అలాగే వైసీపీ అధినేత జగన్ పరిస్థితి కూడా దాదాపు అంతే. బీజేపీని వ్యతిరేకించే పరిస్థితి జగన్ కు లేదు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు కూడా సరిపోవు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలంటే వేల కోట్ల రూపాయల నిధుల అవసరమవుతుంది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎలాగోలా అమలు చేయాలని చంద్రబాబు భావిస్తున్నా ఇది ప్రభుత్వానికి ఏడాదికి ఏడాది భారం పెరుగుతూనే ఉంటుంది. అన్నదాత సుఖీభవ కింద ఏడాదికి ఇరవై వేలు, తల్లికి వందనం కింద ఒక్కొక్కరికి పదిహేను వేలు ప్రతి ఏటా ఇవ్వాల్సి ఉంటుంది. ఇది వేల కోట్ల రూపాయల్లోనే ఉంటుంది. ఇక మహిళల ఉచిత బస్సు ప్రయాణం కూడా నెలకు వందల కోట్ల మోపు కానుందిఅందుకే అర్హుల జాబితాల్లో కోతలు విధించే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. వీలయినంత ఆర్థిక భారం తగ్గించుకుంటే గాని సర్కార్ బండి ముందుకు నడవదు. మరోవైపు గుదిబండలా అమరావతి, పోలవరం నిర్మాణ పనులు ఉన్నాయి. ఈరెండు పనులు పూర్తి కావాలంటే వేల కోట్ల రూపాయల నిధులు అవసరమవుతాయి. ప్రపంచబ్యాంకు నుంచో కేంద్ర ప్రభుత్వం హామీతో కొంత నిధులు వచ్చినప్పటికీ పై మూడు పథకాల్లో అర్హుల జాబితా పెరిగిందంటే మాత్రం మరింత ఎక్కువగా భారం పడుతుంది. అందుకే ఈ మూడు పథకాలకు సంబంధించి లబ్దిదారుల ఎంపికలో భారీగా స్క్రూటినీ ఉంటుందంటున్నారు. ఇప్పటికే అనర్హులకు పింఛన్లు అందుతున్నాయని ఏరివేత ప్రతి నెల జరుగుతుంది.. పర్ సపోజ్ ఈ మూడు ఎలాగోలా అమలు చేశారనుకున్నా ఇక మిగిలిన హామీలు అమలు చేయడం ఇపట్లో సాధ్యమయ్యే పనికాదు. బీసీలకు యాభై ఏళ్లకే పింఛను, మహిళలకు నెలకు 2,500 రూపాయలు, నిరుద్యోగులకు నెలకు మూడు వేల రూపాయల భృతి వంటివి అమలు చేయాలంటే సాధ్యమయ్యే పనికాదన్నది ఆర్థిక విశ్లేషకుల అంచనాగా వినిపిస్తుంది. ఎన్నికలకు ముందు ఒకవేళ ఏదో ఒక రీతిలో ఇచ్చే ప్రయత్నం చేసినా అది వికటిస్తుందే కానీ ఫలించదన్నది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ఇలా మొత్తం మీద చంద్రబాబు గెలిచి ఆనందంగా లేకపోగా, జగన్ ఓడి పోయి సంతోషంగా ఉన్నారన్న ఒక పొలిటికల్ అనలిస్ట్ కామెంట్ కరెక్టేనని అనుకోవాల్సి ఉంటుంది

## మళ్లీ ఉగాదికి మారిందా...

గుంటూరు, : వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇంకా జనంలోకి వెళ్లేందుకు సిద్ధమవ్వడం లేదు. తొలుత సంక్రాంతి తర్వాత జిల్లా పర్యటనలు చేస్తానన్న జగన్ తర్వాత దానిని వాయిదా వేశారు. ఇప్పుడు ఉగాది తర్వాత నుంచి జగన్ పర్యటన ఉంటుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఉగాది తర్వాత జగన్ పర్యటనలు ఉంటాయన్న గ్యారంటీ అయితే లేదు. ఎందుకంటే దీనిపై అధికారిక పర్యటన ఇంత వరకూ వెలువడలేదు. అంటే కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన ఏడాది తర్వాతనే ఆయన జనంలోకి వెళ్లాలని భావిస్తున్నారా? లేక మరికొంత కాలం వెయిట్ చేస్తారా? అన్న క్లారిటీ పార్టీ నేతలకే లేదు. ఎందుకంటే పదిహేను రోజులకొకసారి తాడేపల్లికి వస్తున్న జగన్ జిల్లా నేతలతో పార్టీ కార్యాలయంలోనే సమావేశాలవుతున్నారు. సమావేశాల్లో మాత్రం ఈసారి మనదే అధికారమంటూ గట్టిగానే భరోసా ఇస్తున్నారు. హామీలు అమలు చేయడం లేదని కూటమి ప్రభుత్వం ఉన్న కొద్దో గొప్పో ప్రజల్లో ఉన్న అసంతృప్తిని క్యాష్ చేసుకునే ప్రయత్నం మాత్రం జగన్ చేయడం లేదు. మీడియా సమావేశాలతో కాలక్షేపం చేస్తున్నారు. మరొకవైపు పార్టీ నేతలు వరస బెట్టి వెళ్లిపోతున్నారు. కూటమి పార్టీల మధ్య కూడా సయోధ్య లేదు. అనేక నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీల కార్యకర్తలు, నేతల మధ్య విభేదాలు బహిర్గతమవుతున్నాయి.

## మమతా వర్సెస్ పవన్



న్యూఢిల్లీ, : మహా కుంభమేళాను మృత్యు కుంభమేళాగా యూపీ ప్రభుత్వం మార్చిందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ,యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ పై ఫైర్ అయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడిన మమత యూపీ ప్రభుత్వం కుంభమేళా నిర్వహించడంలో విఫలమైందని విమర్శించారు. జనవరి 29వ తేదీన ప్రయోగరాజ్‌లో జరిగిన తొక్కిసలాటలో 30 మంది భక్తులు మృతి చెందారు. 60 మంది గాయపడ్డారు. గత శనివారం న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో కుంభమేళాకు వెళ్లే రైలు ఎక్కే క్రమంలో జరిగిన తొక్కిసలాటలో మరో 18 మంది మృత్యువాత పడ్డారు.కుంభమేళా అసెంబ్లీ వేదికగా పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ స్పందించారు. మహా కుంభమేళాను, యోగీ ఆధిత్యనాథ్ ప్రభుత్వం మృత్యుకుంభంగా మార్చి వేసిందని ఆరోపించారు. మృతుల సంఖ్యను తక్కువగా చూపించే ప్రయత్నం యూపీప్రభుత్వం చేస్తోందని విమర్శించారు. ప్రజలు, మీడియా చేసే విమర్శలు నుంచి తప్పించుకునేందుకు వందల మృత దేహాలను దాచి పెట్టారని ఆరోపించారు. మహా కుంభమేళాను తాను కూడా గౌరవిస్తానని, గంగా మాత అంటే ఎంతో గౌరవమని చెప్పుకొచ్చారు మమతా బెనర్జీ. అయితే యూపీ ప్రభుత్వం చేసిన ఏర్పాట్లను తీవ్రంగా తప్పుబట్టారు. యోగి సర్కార్ సరైన ఏర్పాట్లు చేయలేదని, చేసి ఉంటే ఈ పరిస్థితి ఏర్పడేది కాదని మమత అభిప్రాయపడ్డారు. మహా కుంభమేళాలో వీఐపీ సంస్కృతి నడిచిందని, ధనికుల కోసం లక్ష డేరాలు, చక్కటి ఏర్పాట్లు చేశారన్నారు. అదే రీతిలో పేదలకు ఎందుకు ఏర్పాట్లు చేయలేదని యోగీ సర్కార్‌ను నిలదీశారు. పేద ప్రజలకు అవరమైన కనీస ఏర్పాట్లను యూపీ ప్రభుత్వం చేయలేదని, ఈ మహా కుంభమేళాను నిర్వహించడంలో ఎలాంటి ప్రణాళిక లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మమత బెనర్జి చేసిన కామెంట్స్‌పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ స్పందించారు. సనాతన ధర్మంపై కామెంట్స్ చేయడం నాయకులకు చాలా ఈజీ అయిపోయిందని మండిపడ్డారు. కోట్ల మంది విశ్వాసాలను దెబ్బతిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్ల మంది ఒక చోటకు చేరినప్పుడు చాలా సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. జరిగిన దుర్ఘటనలకు విచారం వ్యక్తం చేయాల్సిందే కానీ విమర్శలు సరికాదని సూచించారు. రికార్డు స్థాయిలో కుంభమేళాకు భక్తులు - యూపీ ప్రభుత్వం 37 రోజుల్లో 55 కోట్ల మంది మహా కుంభమేళాకు వచ్చారని యూపీ ప్రభుత్వం ప్రకటించింది. ఇది రికార్డుగా యోగీ సర్కార్ పేర్కొంది. గంగ, యుమున, సరస్వతి నదుల సంగం ప్రయాగ్ రాజ్‌లో ఫిబ్రవరి 14 నాటికి 50 కోట్ల మంది పవిత్ర స్నానాలు ఆచరించారని వెల్లడించింది. ఈ నాలుగు రోజుల్లోనే మరో 5 కోట్ల మంది మహా కుంభమేళాకు వచ్చినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది.

# సిక్కోలు వైసీపీలో తలోదారి



శ్రీకాకుళం, బీ ఆమదాలవలస నియోజకవర్గంలో నాటి కాంగ్రెస్ నుండి మొన్నటి వైసీపీ వరకు.. నాకు టిక్కెట్ కావాలే! నాకు టికెట్ కావాలే గోల అనాదిగా వస్తున్నదే! అప్పట్లో ప్రతిఘటన సినిమాలో కోట ఒక డైలాగ్ అన్నారు... హైదరాబాద్ టికెట్ కొనలేనోళ్ళందరు నాకు టికెట్ కావాలి. అన్నోళ్ళే. రేపు ఎన్నికలొస్తే డబ్బులు ఖర్చు పెట్టగలమా! లేదా! అనే ఆలోచన పక్కన పెట్టి వైఎస్ జగన్ బొమ్మెట్టి గెలిచేస్తాం. గెలిస్తే. వాడి మీద, ఈడి మీద గెలిచాం. మినిస్ట్రీ ఇస్తారా అడుగుతారు.ఇప్పుడు అధికారం పోయింది కార్యకర్తలను ఆదుకోవాలి, పార్టీ గడ్డు పరిస్థితిలో ఉంది. రాబోయే ఎన్నికలలో ఎలా గెలుస్తాం అనే సమన్వయ ఆలోచనైతే ఈ ఆమదాలవలస నేతలకు లేదు. తాజాగా కుమారుడికి ఎలాగైనా రాబోయే ఎన్నికలులో టికెట్ ఇప్పించి తన వారసత్వ రాజకీయానికి పునాది వేయాలనే ఆలోచన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంది. తనయుడు చిరంజీవి నాగ్ కోసం విశ్వ ప్రయత్నం చేశారు. ఐతే గతంలో అసమ్మతి నేతగా ఉన్న చింతాడ రవి కుమార్ అనే టెక్కలి ఐతం కాలేజ్ ప్రొఫెసర్ని మాజీ సిఎం జగన్ ఇంఛార్జ్ చేశారు. ఇక సీతారాంని పార్లమెంటుకు పంపే ఉద్దేశంతో శ్రీకాకుళం ఇంఛార్జ్‌ను చేశారు. ఇక్కడ ఆట మొదలు పెట్టారు సీతారాం. రాష్ట్ర కార్యదర్శి పదవితో సరుబుజ్జిలి ఎంపీపీ కిల్లి గోపాల వెంకటసత్యనారాయణను ఆమదాలవలసలో పార్టీ ఆఫీస్ తెరిపించి, అసమ్మతికి బీజం వేశారు. కలివరం పంచాయతీ సర్పంచ్ గా కొర్లకోట సనపల లక్షన్నాయుడు.. టీడీపీ లీడర్ అల్లుడు తమ్మయ్యపేట గ్రామం కోట గోవింద రావు కూడా మెయిన్ రోడ్డులో వైసిపి ఆఫీసు జిల్లా వైసిపి అధికారప్రతినిధి హోదాలో ఏర్పాటు చేసి కుమారుడుతో సజ్జల, విజయసాయి. జగన్ ని అడపా దడపా కలుస్తూ నేను రెడీ అంటున్నారు. మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి మాదిరిగా కాంగ్రెస్ ను వీడి ఆ కుటుంబంతో విభేదించి ఆగర్భ రాజకీయ శత్రువైన తమ్మినేనికి మున్సిపల్లో వెన్ను దన్నుగా నిలిచిన బొడ్డేపల్లి రమేష్ కుమార్ కూడా ఇంచార్జ్ పదవి ఆశించి తాను కూడా ఎన్నికలకు సై అంటున్నారు. గత ఎన్నికలలో పార్టీని వీడి స్వతంత్ర అభ్యర్థిగా 10 వేల ఓట్లు పొందిన సువ్వారి గాంధీ మళ్లీ వైసీపీలోకి కిల్లి జోక్యంతో ఎంట్రీ ఇస్తారని ప్రచారం జరుగుతోంది. కిల్లి ఒక్క సరుబుజ్జిలికి ఆమదాలవలస మునిసిపల్లో మాత్రమే ప్రభావం చూపిస్తారు. చింతాడ మునిసిపల్ బూర్జ సరుబుజ్జిలిలో ప్రభావం చూపిస్తారు. ఇక తమ్మినేని సీతారాం ఆమదాలవలసలో తనకంటూ ఒక వర్గం అభిమానులు ఐతే ఉన్నారు. కుమారుడు చిరంజీవి అందరితో తండ్రి మార్క్ తో వెళుతున్నా.. ఈయనపై కూడా ఆ ప్రచారం ఉంది. అధిష్టానం మాత్రం ఎట్టి పరిస్థితిల్లోనూ పార్లమెంట్ స్థానంలో తమ్మినేని ద్వారా కింజరాపు కోట గోడలు బద్దలు కొట్టించాలని భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. కులం కార్డుతో దువ్వాడ, పేరాడలతో భంగ పడ్డా ఎలాగైనా సీతారాంతో ఆ కోరిక నెరవేర్చు కోవాలనే సంకల్పంతో వైసీపీ ఉంది.అసెంబ్లీ సీటుపై ఉన్న ఇష్టం పార్లమెంట్ స్థానంపై లేదు. అధిష్టానం కాదు అంటే కొడుకుకి అసెంబ్లీ సీటు, తాను ఎంపీగా పోటీ చేసే ప్రతి పాదన సిద్ధం చేస్తున్నారు. అధిష్టానం కాదు అంటే కిల్లి పేరు అసెంబ్లీకి సిఫార్సు చేసేలా పావులు కదుపు తున్నారు. టీడీపీ ఇక్కడ బలంగా వున్న జెన్కో పవర్ ప్లాంట్ నెత్తిన పెట్టుకుని వివాదాలను కొని తెచ్చుకోవటం వైసిపికి లాభం చేకూర్చింది టీడీపీ అధిష్టానం. ఇప్పటికే ఒంటరిగా పోరాటం చేస్తూ ముందుకు పోయే కూన వైసిపికి పని కల్పించారు. ఇటీవల వైసిపి సానుభూతి పరులు జొన్నవలస, నెల్లిపర్తి గ్రామస్తుల ఇళ్ల కూల్చివేతను వైసీపీ తమ ఖాతాలో వేసుకుంది. ఈ అసమ్మతితో పంచ పాండవు లోయుద్ధం మొదలయ్యింది అనే పరిస్థితి కనిపిస్తోంది. 33వేల భారీ మెజారిటీతో ఓడిపోయినా ఈ అసమ్మతి కుంపటి ఏంటో అర్థం కావటం లేదు అని వైసీపీ కార్యకర్తలు అంటున్నారు

# మలుపులు తిరుగుతున్న వంశీ కేసు

### బ్లాస్టింగ్ ఇస్తామన్న వైసీపీ - వంశీ ఇంటికి వెళ్లిన సీసీటీవీ ఫుటేజ్ రిలీజ్

విజయవాడ, : మంగళవారం సాయత్రం ఏడు గంటలకు బ్లాస్టింగ్ విషయాన్ని వెల్లడిస్తామని ప్రకటించింది. ఆ ప్రకారం ఏడుగంటలకు ఓ పోస్టు పెట్టింది. వంశీ అరెస్టు లక్ష్యంగా చంద్రబాబు సర్కార్ కుట్రలు చేసిందని సత్యవర్ధన్ కోర్టులో ఇచ్చిన స్టేట్‌మెంట్ ను బయట పెట్టారు. గన్నవరం కేసులో కట్టుకథలు, కల్పితాలు, తప్పుడు సాక్ష్యాలు, అక్రమ అరెస్టులు అని మండిపడింది. దానికి కోర్టు ముందు సత్యవర్ధన్ స్టేట్‌మెంటే అందుకు నిదర్శనమని తెలిపింది. చంద్రబాబు సర్కార్ కుట్రను సత్యవర్ధన్ ఫిబ్రవరి 10, 2025 నాటు సత్యవర్ధన్ ఇచ్చిన స్టేట్‌మెంటే సాక్ష్యమని తెలిపింది. ఘటన జరిగిన సమయంలో తాను అక్కడలేనన్న సత్యవర్ధన్ స్టేట్ మెంట్లో చెప్పారు. టీడీపీ నాయకుడు బచ్చుల సుబ్రహ్మణ్యం ఈ కేసులో సాక్షిగా తన వద్ద సంతకం తీసుకున్నాడని సత్యవర్ధన్ తెలిపారు. ఇలా తాను కోర్టు ముందుకు వచ్చి స్టేట్ మెంట్ ఇవ్వడానికి తనను ఎవరూ బలవంతం పెట్టలేదని కూడా కోర్టులో సత్యవర్ధన్ వెల్లడించారని వైసీపీ తెలిపింది. తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై జరిగిన దాడి కేసులో వల్లభనేని వంశీ మోహన్ ను అరెస్టు చేయలేదు. ఆయన ఫిర్యాదుదారు అయిన సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసి బెదిరించి ..కేసును వెనక్కి తీసుకునేలా చేశారన్న కారణంతో అరెస్టు చేశారు. అయితే హఠాత్తుగా ఆయన పేరును గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో చేర్చి అరెస్టు చేశారని వైసీపీ అంటోంది. ఫిర్యాదుదారు సత్యవర్ధన్ తో బెదిరించి ఆ స్టేట్ మెంట్ ఇప్పించారని టీడీపీ ఆరోపిస్తోంది. ఇప్పటికే సత్యవర్ధన్ ను వంశీ తీసుకెళ్తున్న దృశ్యాలను ఆ పార్టీ విడుదల చేసింది. సత్యవర్ధన్ కోర్టులో అలాంటి స్టేట్ మెంట్ ఇచ్చారని తెలిసిన తర్వాతనే ఈ వివాదం అంతా జరుగుతోంది.కొత్తగా ఇలా స్టేట్ మెంట్ ఇచ్చారని వైసీపీ బ్లాస్టింగ్ అని ప్రకటించడం ఆసక్తికరంగా మారింది. కిడ్నాప్ సీసీటీవీ రిలీజ్ గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని అక్రమంగా అరెస్టు చేశారని వైసీపీ నేతలతో పాటు జగన్ చేస్తున్న ఆరోపణల్ని టీడీపీ నేతుల ఖండించారు. ఫిర్యాదు దారు అయిన సత్యవర్ధన్ తో కేసును వెనక్కి తీసుకునేందుకు వంశీ కుట్రకు పాల్పడ్డారన్నారు. సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసి..డబ్బులు ఆశ చూపి కేసును విత్ డ్రా చేసుకునేలా చేశారన్నారు. దానికి సంబంధించి వంశీ అనుచరులు .. సత్యవర్ధన్ ను.. వంశీ ఇంటికి తీసుకెళ్తున్న సీసీ టీవీ దృశ్యాలను విడుదల చేశారు. విజయవాడ కోర్టులో సత్యవర్ధన్ కేసును ఉపసంహరించుకునేలా చేసేందుకు సత్యవర్ధన్ ను ముందుగా ఆయన అనుచరులు పట్టుకున్నారు. ఆ తర్వాత ఆయనను తీసుకుని హైదరాబాద్ లోని మైహోమ్ భూజాలోని ఇంట్లోకి వెళ్లారు. అక్కడ సీసీ కెమెరాల్లో నమోదైన దృశ్యాలను టీడీపీ నేతలు ప్రదర్శించారు. లిఫ్టులో సత్యవర్ధన్ ను వంశీ అనుచరులు తీసుకెళ్తున్న దృశ్యాలు ఉన్నాయి. కిడ్నాప్ చేసి తీసుకెళ్లి బెదిరిచి.. డబ్బులు ఆశ చూపి.. ఫిర్యాదును వెనక్కి తీసుకునేలా చేశారని టీడీపీ స్పష్టం చేశారు. పూర్తి ఆధారాలతోనే కేసులు నమోదు చేశారన్నారు. ఓ ఫిర్యాదుదారును .. ఓ కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తిని ప్రభావితం చేయడం తీవ్ర నేరం అవుతుంది. ఇటీవల మోహన్ బాబు తన ఇంట్లోకి దూసుకు వచ్చిన జర్నలిస్టుపై దాడి చేశారు. ఆ తర్వాత ఆయనను పరామర్శించేందుకు ఆస్పత్రికి వెళ్లారు. అది పెద్ద వివాదం అయింది. ఆయన ఫిర్యాదు దారుడును బెదిరించడానికో..త ప్రలోభ పెట్టడానికో వెళ్లారన్న విమర్శలు వచ్చాయి. పోలీసులు కూడా ఈ అంసాన్ని సీరియస్ గా తీసుకున్నారు. అయితే తాను కేవలం క్షమాపణ చెప్పడానికి వెళ్లానని మోహన్ బాబు కోర్టులో వాదించారు ఇక్కడ ఫిర్యాదుదారుడ్ని వంశీ అనుచరులు నేరుగా ఆయన ఇంటికి బలవంతంగా తీసుకెళ్లడం.. తర్వాత ఆజ్ఞాతంలో ఉంచడం వంటివి చూస్తే వల్లభనేని వంశీ విషయంలో పక్కా ఆధారాలతో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ కేసు దర్యాప్తులో వల్లభనేని వంశీకి చెందిన ఆర్థిక పరమైన వ్యవహారాలను కూడా పోలీసులు వెలికి తీస్తున్నట్లుగా తెలుస్తోంది. పోలీసులపై నిందలు వేయడంతో పోలీసులు మరింత సీరియస్ గా ఈ కేసును విచారణ జరుపుతున్నట్లుగా చెబుతున్నారు.

# వాయిస్ రైజ్ చేస్తే... సెంటిమెంట్

### - ఇదే వైసీపీ అయింట్ మెంట్

విజయవాడ, : వల్లభనేని వంశీ అరెస్ట్ సెంట్రిక్‌గా పొలిటికల్ హీట్ పెంచుతున్నారు. సరిగ్గా ఇదే టైమ్‌లో వైసీపీ అధినేత జగన్ విజయవాడ సబ్ జైలులో వంశీని ములాఖత్ అయి పరామర్శించారు. ఇదంతా ఒక ఎపిసోడ్ అయితే..మీడియా అడ్రస్ చేస్తున్న క్రమంలో జగన్ మాట్లాడిన మాటలు చర్చనీయాంశం అవుతున్నాయి.ఇప్పుడు వంశీని అరెస్ట్ చేశారు..రేపోమాపో దేవినేని అవినాశ్, కొడాలి నానిని కూడా ఇబ్బందిపెట్టొచ్చన్న ఆయన..దేనికీ భయపడేది లేదన్నట్లుగా చెప్పుకొచ్చారు. జగన్ మీడియాతో మాట్లాడుతున్నప్పుడు వెనకాల కొడాలి నాని, పక్కన పేర్నినాని..ఆ పక్కన దేవినేని అవినాశ్ ఆయన వెంటే ఉన్నారు. వంశీని పరామర్శించి..ఆయనపై నమోదైన కేసులు అక్రమమని చెప్పే క్రమంలో జగన్ ఎందుకు వీళ్లందరి పేర్లు తీసినట్లు అన్నదే హాట్ టాపిక్ అవుతోంది.వంశీ అరెస్ట్ తర్వాత ఏపీ పాలిటిక్స్‌లో మరోసారి పీక్‌లెవల్ హీట్ క్రియేట్ అయింది. ఇక నెక్స్ట్ కొడాలి నేని, రోజా, అంబటి రాంబాబు, పేర్నినాని, దేవినేని అవినాశ్ లాంటి వాళ్లను అరెస్ట్ చేస్తారంటూ ప్రచారం జరిగింది. కొందరు టీడీపీ నేతలు అయితే ప్రెస్‌మీట్ పెట్టి మరీ ఓపెన్‌గానే స్టేట్‌మెంట్లు ఇచ్చారు. అయితే ఇప్పుడు ప్రతిపక్ష వైసీపీ కూడా ఇదే మాట అంటోందితమ సొంత పార్టీ నేతలు మరికొందరు అరెస్ట్ కావొచ్చన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు నేతలు. వైసీపీ అధినేత జగన్ కూడా మీడియాకు ఇదే విషయాన్ని చెప్పారు. ఇప్పుడు వంశీ అరెస్ట్ కావొచ్చు..రేపోమాపో కొడాలి నాని, దేవినేని అవినాశ్‌ను కూడా ఇబ్బంది పెట్టొచ్చని..అన్నింటినీ చట్టబద్ధంగా ఎదుర్కొంటామని చెప్పుకొచ్చారు జగన్.అయితే నెక్స్ట్ అరెస్ట్ వాళ్లదే అని ప్రచారం జరుగుతున్న వేళ..ఆ ఇద్దరు, ముగ్గురు నేతలు జగన్ వెంట..వంశీ ములాఖత్ సందర్భంగా కనిపించడం మాత్రం హాట్ టాపిక్‌గా మారింది. అంటే కొడాలి నాని, దేవినేని అవినాశ్, పేర్నినాని కూడా త్వరలో అరెస్ట్ అవుతారని వైసీపీ అధినేత కూడా ఫిక్స్ అయిపోయారా అన్న చర్చ జరుగుతోంది. తమ పార్టీ నేతలు తప్పుచేయలేదని కవర్ డ్రైవర్ చేసుకుంటున్నప్పటికీ..అసలు మ్యాటరేంటో తెలిసే జగన్ అలా మాట్లాడి ఉంటారన్న టాక్ కూడా వినిపిస్తోంది.ఆ ముగ్గురు నేతలు కూడా వంశీ తర్వాత తమ వంతేనని మెంటల్‌గా ఫిక్స్ అయిపోయినట్లుగానే కనిపిస్తోంది. ఇన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న నేతలు..ఇప్పుడు మీడియా ముందుకు వచ్చి..అరెస్ట్ చేస్తే చేసుకోమనండి అంటూ స్టేట్‌మెంట్లు ఇవ్వడం చూస్తుంటే..అరెస్టులకు, కేసులకు ప్రిపేర్ అయ్యే మాట్లాడుతున్నారన్న చర్చ కూడా సాగుతోంది.ఎలాగూ అరెస్ట్ చేస్తారని అలాంటప్పుడు భయపడి దాక్కున్నట్లు కాకుండా జనంలో ఉంటేనే ఎక్కువ మైలేజ్ వస్తుందని భావిస్తున్నారట. అంతేకాదు తమ జోలికి రాకముందే వాయిస్ రేజ్ చేస్తే ప్రభుత్వం కాస్త బ్యాక్ స్టెప్ వేయొచ్చన్న స్కెచ్ కూడా వస్తున్నారట. అందుకే నెక్స్ట్ అరెస్ట్ అయ్యేది వాళ్లే అంటూ ప్రచారం జరుగుతున్న నేతలంతా ఆల్ ఆఫ్ సడెన్‌గా యాక్టీవ్ అయినట్లు కనిపిస్తున్నారు. వంశీ ములాఖత్ కోసం వెళ్లిన పార్టీ అధినేత జగన్ వెంట కనిపించి..తామెక్కడికీ పారిపోలేదని చెప్పే ప్రయత్నం చేశారట.అయితే జగన్ మీడియాను అడ్రస్ చేస్తూ కొడాలి నాని, దేవినేని అవినాశ్ పేర్లను స్పష్టంగా ప్రస్తావించారు. ఆ ఇద్దరిని కూడా ఇబ్బందిపెట్టొచ్చని జగన్ స్టేట్‌మెంట్ ఇవ్వడం చూస్తుంటే..వైసీపీ అరెస్ట్‌లకు ప్రిపేర్ అయినట్లే కనిపిస్తోంది. పార్టీ తరఫున లీడర్లకు లీగల్ సపోర్ట్ కూడా ఇస్తున్నారు. అవసరమైతే సుప్రీంకోర్టు వరకు వెళ్లైనా అరెస్టయ్యే నేతలకు అండగా నిలవాలని భావిస్తోందట వైసీపీ. అయితే జగన్ కామెంట్స్‌పై టీడీపీ మాత్రం తీవ్రస్థాయిలో మండిపడుతోంది.ఫాల్స్ కేసులు, ప్రజాస్వామ్యం అని మాట్లాడే అర్హత జగన్‌కు, వైసీపీ నేతలకు లేదంటున్నారు టీడీపీ నేతలు. చంద్రబాబు, లోకేశ్ కుటుంబాన్ని నోటికొచ్చినట్లు మాట్లాడిన వంశీని జగన్ వెనకేసుకురావడం..పోలీస్ అధికారులకు వార్నింగ్ ఇవ్వడం జగన్‌కే చెల్లిందంటున్నారు టీడీపీ నేతలు. వైసీపీ హయాంలో లాగా తాము అక్రమంగా నిర్భంధించి..టార్చర్ పెట్టడం లేదని..చట్టప్రకారమే అరెస్టులు, మిగతా ప్రాసెస్ అంతా జరిగిందని అంటున్నారుకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వంశీ, కొడాలి నానిని అరెస్ట్ చేయాలంటూ..టీడీపీ అధిష్టానం మీద క్యాడర్ ప్రెజర్ ఉంది. ఈ క్రమంలోనే వల్లభనేని వంశీ అరెస్ట్ జరిగిపోయింది. ఇక నెక్స్ట్ కొడాలి నానినే అంటున్నారు. బయట జరుగుతున్న ప్రచారానికి, టీడీపీ నేతలు చెప్తున్న దానికి బలం చేకూర్చేలా జగన్ కూడా కామెంట్స్ చేశారు.

## యనమలకు ఆల్ హ్యాపీస్‌కు అడ్డంకులు

కాకినాడ, : మాజీ మంత్రి యనమల రామకృష్ణుడికి తుని నియోజకవర్గంలో పట్టు చిక్కడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ వైస్ ఛైర్మన్ల ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించింది. తిరుపతి కార్పొరేషన్ లో డిప్యూటీ మేయర్, పిడుగురాళ్ల వైస్ ఛైర్మన్ పదవిని కూడా టీడీపీ కైవసం చేసుకుంది. కానీ తుని విషయానికి వచ్చేసరికి రామకృష్ణుడు ఎత్తులు పారడం లేదు. సుదీర్ఘకాలం తునిని టీడీపీ గెలుచుకుందనుకున్నా ఆనందం, తన కుమార్తె తుని ఎమ్మెల్యే అయిందన్న సంతోషం కన్నా ఈ వైస్ ఛైర్మన్ పదవిని సొంతం చేసుకోలేకపోతున్నాననే బాధ యనమలలో ఎక్కువగా కనిపిస్తుంది. తాజాగా ఈరోజు కూడా తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక మరోసారి వాయిదా పడింది. కోరం లేకపోవడంతో వాయిదా వేసినట్లు ఎన్నికల అధికారి వెల్లడించారు. సమయం మించిపోవడంతో నాలుగోసారి కూడా తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. ఉదయం నుంచి తునిలో హైడ్రామా నడిచింది. టీడీపీకి చెందిన కౌన్సిలర్లు అందరూ కౌన్సిల్ హాలుకు చేరుకున్నా వైసీపీ కౌన్సిలర్లు మాత్రం హాజరు కాలేదు. వైసీపీ కౌన్సిలర్లందరూ... మాజీ మంత్రి దాడి శెట్టి రాజా తన పార్టీకి చెందిన కౌన్సిలర్లతో ఉన్నారు. ఆయన నుంచి బయటకు రప్పించేందుకు అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలించలేదు. ఇప్పటి వరకూ మూడుసార్లు వాయిదా పడటంతో నాలుగో సారి అయినా వైస్ ఛైర్మన్ ఎన్నిక జరుగుతుందని భావించారు. కానీ నేడు కూడా వాయిదా పడటంతో తిరిగి ఈ ఎన్నిక ఎప్పుడు నిర్వహిస్తారన్నది తెలియాల్సి ఉంది. తునిలో పట్టు పెంచుకుని పార్టీలో తన సత్తా చాటుదామనుకుంటున్న యనమల రామకృష్ణుడికి మాజీ మంత్రి దాడిశెట్టి రాజా చుక్కలు చూపిస్తున్నారు. తన వర్గంలో ఉన్న కౌన్సిలర్లు ఎటూ వెళ్లకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నారు. కోడిపిల్లలకు తల్లి కాపలా కాచుకుంటున్నట్లు కాపాడుకుంటున్నారు. దీంతో యనమలకు తుని మున్సిపాలిటీలో ఊపిరి సలపడం లేదు. అప్పటికీ పది మంది కౌన్సిలర్లు వైసీపీ నుంచి వెళ్లిపోయారు. అయితే మిగిలిన వారు వెళ్లకుండా తన పట్టును కాపాడుకుంటున్నారు. దీంతో అధికారాన్ని ఉపయోగించుకుని ఎన్నో ప్రయోగాలు చేస్తున్నా ఫలవంతం కావడం లేదు. తుని మున్సిపల్ ఛైర్మన్ పదవిని చేజిక్కించుకున్న తర్వాత పార్టీ హైకమాండ్ తన వైపు చూస్తుందని యనమల రామకృష్ణుడు భావించారు. ఇప్పటికే యనమల రామకృష్ణుడుకు పార్టీ అధినాయకత్వానికి మధ్య గ్యాప్ బాగా పెరిగింది. యనమల కుటుంబంలో అనేక మందికి టిక్కెట్లు ఇచ్చినప్పటికీ తనకు ఇంకా మంత్రి పదవి కావాలని పట్టుబట్టడం ఏంటన్నది పార్టీ అధినాయతక్వం ప్రశ్నిస్తున్నది. అదే సమయంలో తాను సీనియర్ గా పార్టీకి ఎంతో సేవలు చేశానని, కష్ట సమయంలో వెన్నుదన్నుగా ఉన్నానని, అలాంటి తనకు మంత్రి పదవి ఇవ్వకపోవడమేంటన్నది యనమల రామకృష్ణుడి సూటి ప్రశ్న గా ఉంది. యనమల బీసీలకు అనుకూలంగా, కాకినాడ పోర్టుపై చేసిన కామెంట్స్ కూడా అధినాయకత్వానికి ఇబ్బందికరంగా మారాయి. దీంతో ఆయనను దూరం పెట్టినట్లే కనిపిస్తుంది. ని పట్టణంలో గతంలో టీడీపీ మున్సిపల్ ఛైర్మన్ పీఠాన్ని మూడుసార్లు సొంతం చేసుకుంది. వైసీపీ, కాంగ్రెస్ ఒక్కోసారి తుని మున్సిపాలిటీ సొంతం చేసుకున్నాయి. అయితే ఈసారి వైస్ ఛైర్మన్ ఎన్నిక ద్వారా తన బలాన్ని చూపించుకునేందుకు ఇటు యనమల, అటు దాడిశెట్టి రాజా ఎవరి ఎత్తుల్లో వారున్నారు. వైస్ ఛైర్మన్ గెలిస్తే..మార్చిలో ఛైర్మన్‌పై అవిశ్వాసం పెట్టి ఆ సీటును కూడా తమ ఖాతాలో వేసుకోవాలని పార్టీలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఎవరికి వారు తగ్గకపోవడంతో వైస్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడుతూ వస్తోంది.వైస్ ఛైర్మన్ ఎన్నిక రోజు టీడీపీలో చేరిన కౌన్సిలర్లు వస్తున్నారు కానీ..వైసీపీ కౌన్సిలర్లు రావడం లేదు. పైగా ఛలో తుని అని పిలుపునిచ్చి వైసీపీ పొలిటికల్ హీట్ క్రియేట్ చేస్తోంది. అయితే అధికారంలో ఉండి కూడా వైసీపీపై అప్పర్ హ్యాండ్ సాధించడంలో యనమల వెనుకబడిపోతున్నారట. దాడిశెట్టి రాజా వ్యూహానికి తగ్గట్లుగా టీడీపీ నేతల కౌంటర్ యాక్షన్ ప్లాన్ ఉండటం లేదన్న మాట సైకిల్ పార్టీ కార్యకర్తల నుంచి వినిపిస్తోంది.నాలుగోసారి కూడా తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడటం చర్చనీయాంశం అవుతోంది. హైడ్రామా మధ్య పెండింగ్‌లో పడుతూ వస్తోంది. మాజీ మంత్రి దాడిశెట్టి రాజా తన కౌన్సిలర్లు చేజారిపోకుండా కాపాడుకోవడంలో సక్సెస్ అవుతున్నారు. ఆయన క్యాంప్ నుంచి కౌన్సిలర్లను బయటకు రప్పించేందుకు యనమల చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదట.ఇప్పటివరకు మూడుసార్లు వాయిదా పడటంతో నాలుగోసారైనా వైస్ ఛైర్మన్ ఎన్నిక జరుగుతుందని భావించారు. కానీ నాలుగోసారి కూడా వాయిదా పడింది. మరి ఐదోసారి అయినా వైస్ ఛైర్మన్ పీఠంపై ఏదో ఒకటి తేలుతుందా..లేక వాయిదాల ఎపిసోడ్ కంటిన్యూ అవుతుందా అనేది వేచి చూడాలి.పొలిట్ బ్యూరో లో కూడా కొత్త వారికి అవకాశం అంటే యువతరానికి అవకాశం కల్పించాలన్న ఉద్దేశ్యంతో హైకమాండ్ ఉంది. ఈ నేపథ్యంలోనే యనమల రామకృష్ణుడు తుని మున్సిపాలిటీపై జెండా ఎగురేసి కాలరు పైకెగరేద్దామనుకున్నారు. కానీ అది వీలు కావడం లేదు.

## అయోధ్యలో కుట్ర భగ్నం



లక్నో, : అయోధ్యలోని రామమందిర పరిసరాల్లో అనుమానాస్పద డ్రోన్ ఎగురుతూ కనిపించడం కలకలం రేపింది. వెంటనే అప్రమత్తమైన భద్రతా అధికారులు డ్రోన్‌ను నేలకూల్చారు. ఆలయానికి సమీపంలో ఇలాంటి ఘటనలు జరగడం భద్రతాపరమైన ఆందోళనలను రేకెత్తించింది.. వాస్తవానికి రామమందిర ప్రాంతంలో, ఆలయానికి దగ్గరగా డ్రోన్ల ఉపయోగించడాన్ని ప్రభుత్వం నిషేధం విధించింది.. అయితే, యాంటీ డ్రోన్ వ్యవస్థను పరీక్షిస్తున్న సమయంలో ఈ అనుమానాస్పద డ్రోన్ గుర్తించినట్లు అధికారులు తెలిపారు. భద్రతా అధికారులు వెంటనే అప్రమత్తమై, డ్రోన్‌ను నేలకూల్చినట్లు ప్రకటించారు.రామాలయం ప్రాంతంలో గందరగోళం సృష్టించేందుకు, పెద్ద సంఖ్యలో భక్తులను చంపేందుకు ఇది ఒక లోతైన కుట్ర అంటూ పేర్కొంటూ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసులో దర్యాప్తు జరుగుతోందన్న పోలీసులు మరిన్ని వివరాలు ఇవ్వడానికి నిరాకరించారు.ముందుగా, బాంబు నిర్వీర్య దళం డ్రోన్ కెమెరాను క్షుణ్ణంగా పరిశీలించి, ఎటువంటి భద్రతా ముప్పు లేదని నిర్ధారించిందని అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి రామ జన్మభూమి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.డ్రోన్ ను నేలకూల్చిన తర్వాత.. వెంటనే రంగంలోకి అధికారులు అనుమానిత వ్యక్తిని గుర్తించి, అతన్ని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.. ప్రాథమిక విచారణలో, నిందితుడు హర్యానాలోని గురుగ్రామ్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు తెలిసింది. ఆలయ భద్రతను మరింత మెరుగుపరిచేందుకు నూతన భద్రతా చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాలు నిర్ణయించాయి.రామమందిర పరిసరాల్లో డ్రోన్ల నిషేధాన్ని మరింత కఠినతరం చేస్తున్నట్లు భద్రతా అధికారులు ప్రకటించారు. ఆలయానికి రెండున్నర కిలోమీటర్ల దూరంలో ఎక్కడైనా డ్రోన్ ఎగురుతున్నా, యాంటీ డ్రోన్ వ్యవస్థ వెంటనే గుర్తించి చర్యలు తీసుకుంటుందని అధికారులు తెలిపారు. రామమందిరం వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉండే కారణంగా, భద్రతా చర్యల్లో ఎటువంటి లోపం ఉండకూడదని.. ఈ ఘటన నేపథ్యంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులు నిర్ణయించారు.



## ఈ ఆరోగ్య సమస్యలు ఉన్నాయా.. వంకాయ తినడం మానుకోండి

కూరగాయలు అనగానే మనకు ఠక్కున గుర్తొచ్చే పేరు వంకాయ. కూరగాయల్లో రాజు ఎవరంటే.. ప్రతి ఒక్కరు చెప్పేది వంకాయ గురించే. మరి ఈ వంకాయతో కూడా కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నాయని మీకు తెలుసా.? కూరగాయలు అనగానే మనకు ఠక్కున గుర్తొచ్చే పేరు వంకాయ. కూరగాయల్లో రాజు ఎవరంటే.. ప్రతి ఒక్కరు చెప్పేది వంకాయ గురించే. మరి ఈ వంకాయతో కూడా కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నాయని మీకు తెలుసా.? కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దీనికి ఎంత దూరం ఉంటే అంత మంచిది. మరి ఆ ఆరోగ్య సమస్యలు ఏంటో తెలుసుకుందాం. కూరగాయలు అనగానే మనకు ఠక్కున గుర్తొచ్చే పేరు వంకాయ. కూరగాయల్లో రాజు ఎవరంటే.. ప్రతి ఒక్కరు చెప్పేది వంకాయ గురించే. తెలుగు రాష్ట్రాల్లో వంకాయ కూరకు ఉండే ప్రత్యేకతే వేరు. వంకాయ.. వంకాయ ఫ్రై, గుత్తొంకాయ ఇలా రకరకాల వంటలు చేస్తారు. ఇక కొందరికి ఉల్లి కారం పెట్టిన గుత్తి వంకాయ అంటే నోరు ఊరాల్సిందే. అయితే వంకాయతో కూడా జాగ్రత్తగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. వంకాయలో ఉండే విటమిన్లు.. ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. కానీ ఇది కొంతమందికి.. రియాక్టివ్ ప్రభావాలను కలిగిస్తుంది. కావున ఇదే దీనిని తినే విషయంలో పలు జాగ్రత్తలు పాటించాలి. ప్రస్తుత కాలంలో చాలమంది జీర్ణవ్యవస్థ ఇబ్బందులతో సతమతమవుతున్నారు. అలాంటి వారు దీనికి దూరంగా ఉండటం మంచిది. బలహీనమైన జీర్ణవ్యవస్థ, నెమ్మదిగా జీర్ణక్రియ కలిగినవారు వంకాయ తినకుండా ఉండాలి. ఇది జీర్ణక్రియను అధ్వాన్నంగా చేస్తుంది. దీనిక ప్రధాన కారణం.. ఇది గ్యాస్‌ను సృష్టిస్తుంది. కొందరికి చర్మ సమస్యలు అధికంగా ఉంటాయి. అలాంటి వారు కూడా దీనికి దూరంగా ఉండటం మంచిది. ఎలాంటి చర్మ అలెర్జీలు వచ్చినా, వంకాయ తినకూడదని వైద్యులు హెచ్చరిస్తారు. ఇది మీ సమస్య తీవ్రతను పెంచే అవకాశం ఉంటుంది. డిప్రెషన్, ఆందోళన కారణంగా మాత్రలు తీసుకుంటుంటే వంకాయ తినకూడదు. అది దాటితే మీ ఒత్తిడి పెరుగుతుంది. ఇది మాత్ర యొక్క శక్తిని కూడా పలుచన చేస్తుంది. రక్తహీనతతో బాధపడేవారు కూడా తినకపోవడం మంచింది. రక్తం తక్కువగా ఉన్నప్పుడు రక్తహీనత వస్తుంది. వంకాయను ఎక్కువగా తింటే.. రక్త ఉత్పత్తిని నిరోధించే అవకాశాలు ఎక్కువ. కాబట్టి రక్తహీనత ఉన్నవారు వంకాయలకు దూరంగా ఉండటం మంచిది. దురద, చికాకు, దృష్టి లోపం, కళ్ల చుట్టూ వాపు వంటి సమస్యలు ఉంటే వంకాయ తినకూడదు. చాలామంది మూలవ్యాధితో బాధపడుతున్నారు. ఆ సమస్యను వంకాయ ఇంకా తీవ్రతరం చేస్తుంది. కాబట్టి దూరంగా ఉండాలి. కిడ్నీలో రాళ్లు ఉన్నవారు వంకాయను కూడా ముట్టుకోకూడదు.



## ఎండు ద్రాక్ష నీటితో బెనిఫిట్స్...

ఎండు ద్రాక్షను పోషకాల గని అని అంటారు. ఎందుకంటే ఈ డ్రై ఫ్రూట్ ద్రాక్షను ఎండబెట్టడం ద్వారా తయారుచేస్తారు.ద్రాక్షలో ఉండే అన్ని గుణాలు కూడా ఇందులో ఉన్నాయి. ఐరన్, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం ఇంకా ఫైబర్ ఇందులో ఎక్కువగా ఉంటాయి.ఇవి ఖచ్చితంగా మీ ఆరోగ్యానికి ఎంతగానో సహాయపడతాయి. వీటివల్ల తీవ్రమైన వ్యాధులను కూడా మనం నియంత్రించవచ్చు. అయితే పొద్దున్నే పరగడుపున నానాబెట్టిన ఎండు ద్రాక్ష నీళ్లను తాగితే చాలా హెల్త్ బెనిఫిట్స్ పొందవచ్చు. అవేంటో ఇప్పుడు మనం పూర్తిగా తెలుసుకుందాం.మీకు మలబద్ధకం, ఆమ్లత్వం ఇంకా అలాగే అలసట వంటి సమస్యలు ఉంటే, ఎండుద్రాక్ష నీరు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. దీన్ని రెగ్యులర్‌గా తాగడం వల్ల ఈ పొట్ట సమస్యల నుంచి చాలా ఈజీగా బయటపడతారు.అలాగే కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది.ప్రతి రోజూ ఎండుద్రాక్ష నీటిని తాగడం వల్ల పెరుగుతున్న కొలెస్ట్రాల్ స్థాయిని ఈజీగా తగ్గించుకోవచ్చు. శరీరంలో ట్రైగ్లిజరైడ్స్ స్థాయిని తగ్గించడంలో ఎండు ద్రాక్ష నీరు చాలా బాగా సహాయపడతాయి. దీని వల్ల గుండె సంబంధిత వ్యాధుల ముప్పు కూడా చాలా ఈజీగా తగ్గుతుంది.ఇది చర్మాన్ని చాలా యవ్వనంగా మార్చుతుంది. ప్రతిరోజూ ఉదయాన్నే ఎండుద్రాక్ష నీటిని తాగడం వల్ల మీ చర్మంపై ముడతలు ఈజీగా తగ్గుతాయి.మీ చర్మంలో చాలా మార్పులు చూస్తారు. ఖచ్చితంగా మెరిసే చర్మం మీ సొంతం అవుతుంది. దీన్ని ప్రతిరోజూ తాగడం ద్వారా, మెటాబ్లిజమ్ కూడా బాగా బలపడుతుంది.అలాగే ఇది రక్తాన్ని పెంచుతుంది. ఇక మీ హిమోగ్లోబిన్ తగ్గినట్లయితే, మీరు ఎండుద్రాక్ష నీటిని ఖచ్చితంగా తీసుకోవాలి. ఎందుకంటే దీని నిరంతరం వినియోగం వల్ల మీ శరీరంలో రక్తం పెరగడం ప్రారంభమవుతుంది.అలాగే జ్వరంలో ప్రభావవంతంగా ఉంటుంది. మీకు జ్వరం కనుక ఉంటే, ప్రతిరోజూ ఉదయం పూట ఎండు ద్రాక్ష నీటిని తీసుకోవడం వల్ల మీకు చాలా అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయి.



# సర్వైకల్ క్యాన్సర్‌కు మానసిక ఒత్తిడికి ఉన్న సంబంధం ఇదే..

మారుతున్న జీవనశైలి, పెరుగుతున్న పని ఒత్తిడి కారణంగా మానసిక అనారోగ్య కేసులు పెరుగుతున్నాయి. మానసిక అనారోగ్యం, న్యూరోసైకియాట్రిక్ వైకల్యం కారణంగా సిగరెట్లు, మద్యం, ఇతర మాదకద్రవ్యాల వినియోగం పెరిగి మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని రెట్టింపు చేస్తుందని ఒక అధ్యయనం పేర్కొంది. మహిళల్లో సర్వసాధారణంగా వచ్చే క్యాన్సర్లలో సర్వైకల్ క్యాన్సర్ ఒకటి. సర్వైకల్ క్యాన్సర్ ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం పెద్ద సంఖ్యలో మహిళల మరణానికి కారణం అవుతోంది. అటువంటి సమయంలో, గర్భాశయ క్యాన్సర్‌ను గుర్తించడానికి స్మియర్ పరీక్ష మంచి మార్గం. ఈ పరీక్ష ద్వారా మీకు క్యాన్సర్ ఉందో లేదో సులభంగా తెలుసుకోవచ్చు. అయితే, చాలామంది మహిళలు దీనిని నిర్లక్ష్యం చేస్తారు. ది లాన్సెట్ పబ్లిక్ హెల్త్‌లో ప్రచురించబడిన అధ్యయనం ప్రకారం, 1940, 1995 మధ్య జన్మించిన 40 మిలియన్లకు పైగా మహిళలను ఈ పరిశోధనలో చేర్చారు. మహిళల్లో మానసిక అనారోగ్యం, న్యూరోసైకియాట్రిక్ వైకల్యం, మాదకద్రవ్య వినియోగం ఉన్న మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ కేసులు ఎక్కువగా కనుగొన్నారు.

మద్యం, పొగాకు ఉత్పత్తులు వాడే మహిళలకు ప్రమాదం! , కరోలిన్స్కా ఇన్స్టిట్యూట్ చేసిన ఈ పరిశోధనలో, డ్రగ్స్, ఆల్కహాల్, సిగరెట్లు వాడే మహిళల్లో సర్వైకల్ క్యాన్సర్ ముప్పు వేగంగా పెరుగుతోంది. మానసిక ఒత్తిడికి గురికాకుండా, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండే మహిళల్లో ఈ ప్రమాదం తక్కువగా ఉందని గుర్తించారు కరోలిన్స్కా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడిసిన్ విభాగంలోని సీనియర్ పరిశోధకుడు మాట్లాడుతూ, “మహిళలు గర్భాశయ క్యాన్సర్‌ను నివారించాలనుకుంటే, ప్రతి మహిళ క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోవడం చాలా ముఖ్యం, ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.” అని పేర్కొన్నారు. సర్వైకల్ క్యాన్సర్ లక్షణాల్లో రుతుస్రావం సమయంలో భారీ రక్తస్రావం, కడుపు నొప్పి, మూత్రవిసర్జన సమయంలో అసౌకర్యం వంటివి ఉన్నాయి. అలాగే సంభోగం తర్వాత అసాధారణ రక్తస్రావం. ఇది కాకుండా, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, కాళ్లు వాపు, పొత్తికడుపు వాపు, మూత్రం, మలవిసర్జనలో రక్తస్రావం మొదలైన లక్షణాలు కూడా ఆలస్యంగా కనిపిస్తాయి. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను తొలిదశలో సులభంగా గుర్తించవచ్చు. ప్రారంభ రోగ నిర్ధారణ కోసం మహిళలందరూ 35 సంవత్సరాల వయస్సు నుండి వారి గైనకాలజిస్ట్‌ను సంప్రదించాలి. హై రిస్క్ ఉన్న వ్యక్తులు కనీసం సంవత్సరానికి ఒకసారి గైనకాలజిస్ట్‌ని తప్పకుండా సంప్రదించాలి. గర్భాశయ క్యాన్సర్‌కు హ్యూమన్ పాపిల్లోమా వైరస్ సంక్రమణ ఒక ముఖ్యమైన కారణం. ఈ వైరస్ బారిన పడిన తర్వాత, గర్భాశయ కణాలు క్యాన్సర్ కణాలుగా మారడం ప్రారంభిస్తాయి. ఈ మార్పు అసాధారణ పెరుగుదలను చూపించడానికి ప్రారంభమైన సమయం నుండి 10 సంవత్సరాల కంటే ఎక్కువ సమయం పడుతుంది. సాధారణ ప్రారంభ లక్షణాలను విస్మరించినందున ఈ క్యాన్సర్ ఆలస్యంగా నిర్ధారణ అయ్యే అవకాశం ఉంది.

## కిడ్నీల్లోని రాళ్లను కరిగించే ఔషధం!





మనలో చాలా మంది మూత్రపిండాల్లో రాళ్ల సమస్యతో బాధపడుతూ ఉంటారు. ఈ సమస్యతో బాధపడే వారి సంఖ్య రోజురోజుకు ఎక్కువవుతుందనే చెప్పవచ్చు. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడడానికి అనేక కారణాలు ఉంటాయి. శరీరంలో క్యాల్షియం, ఆక్సలేట్స్, యూరిక్ యాసిడ్ వంటి పదార్థాలు అలాగే విష పదార్థాలు, వ్యర్థ పదార్థాలను మూత్రపిండాలు మూత్రం ద్వారా బయటకు పంపిస్తాయి. శరీరంలో వీటి పరిమాణం ఎక్కువైనప్పుడు ఇవి మూత్రపిండాల్లో చిన్న చిన్న స్ఫటికాలుగా ఏర్పడతాయి. ఈ స్ఫటికాలకు ఇతర వ్యర్థ పదార్థాలు తోడవడం వల్ల అవి క్రమంగా రాళ్ల లాగా మారతాయి. నీటిని తక్కువగా తాగడం, క్యాల్షియం ట్యాబ్లెట్లను వాడడం, ఇతర అనారోగ్య సమస్యలకు మందులు వాడడం, మద్యపానం, ధూమపానం, మారిన మన జీవన విధానం వంటి వాటిని ఈ సమస్య తలెత్తడానికి ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. మూత్రపిండాల్లో రాళ్ల వల్ల విపరీతమైన నొప్పి, బాధ కలుగుతుంది. అలాగే జ్వరం, వాంతులు, ఆకలి లేకపోవడం, మూత్ర విసర్జన సమయంలో నొప్పి, మంట వంటి ఇతర సమస్యలు తలెత్తే అవకాశం కూడా ఉంది. కనుక ఈ సమస్యను ముందుగానే గుర్తించి తగిన చికిత్స తీసుకోవడం చాలా అవసరం. లేదంటే మూత్రపిండాల్లో రాళ్ల పరిమాణం పెరిగిపోతుంది. దీంతో వాటిని శస్త్రచికిత్స ద్వారా తొలగించాల్సి ఉంటుంది. శస్త్రచికిత్సతో అవసరం లేకుండా మూత్రపిండాల్లో రాళ్లను మనం చక్కటి ఆయుర్వేద చిట్కా ద్వారా తొలగించుకోవచ్చు. ఈ చిట్కాను వాడడం చాలా సులభం. అలాగే దీనిని వాడడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు కూడా ఉండవు. మూత్రపిండాల్లో రాళ్లను తొలగించే ఆ ఆయుర్వేద చిట్కా ఏమిటి..అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. మూత్రపిండాల్లో రాళ్లను తొలగించడంలో కొండపిండి ఆకు మనకు చక్కటి ఔషధంలా పని చేస్తుంది. ఇది మనకు గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ దొరుకుతుంది. దీనిని కొన్ని ప్రాంతాల్లో తెలగపిండి ఆకు అని కూడా పిలుస్తారు. అలాగే దీనిని సంస్కృతంలో పాషాఫభేది అని పిలుస్తారు. కొండపిండితో ఆకుతో పప్పును కూడా వండుకుని తింటారు. కొండపిండి ఆకుతో పప్పును వండుకుని తినడం వల్ల మనం చక్కటి ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. ఈ మొక్కలో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. మూత్రపిండాల్లో రాళ్ల సమస్యతో బాధపడే వారు ఈ మొక్కను ఉపయోగించడం వల్ల చక్కటి ఫలితాలను పొందవచ్చు. కొండపిండి ఆకులను సేకరించి వాటిని ఎండబెట్టాలి. తరువాత మెత్తని పొడిగా చేసుకుని నిల్వ చేసుకోవాలి. రోజూ ఈ పొడిని 2 టీ స్పూన్ల మోతాదులో అర గ్లాస్ నీటిలో కలిపి ఉదయాన్నే పరగడుపున తాగాలి. ఇలా తీసుకోవడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు క్రమంగా కరిగిపోతాయి. అలాగే ఈ ఆకులతో కషాయాన్ని తయారు చేసి తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. కొండపిండి ఆకులను శుభ్రంగా కడిగి ఒక గ్లాస్ నీటిలో వేసి మరిగించాలి. వీటిని 10 నిమిషాల పాటు బాగా మరిగించిన తరువాత వడకట్టుకుని గోరు వెచ్చగా అయిన తరువాత తాగాలి. ఇలా పరగడుపున 20 రోజుల పాటు తీసుకోవడం వల్ల మూత్రపిండాల్లో రాళ్ల సమస్య నుండి చాలా సులభంగా బయటపడవచ్చు. అలాగే ఈ మొక్క ఆకులను నేరుగా కూడా నమిలి తినవచ్చు. ఇలా తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది.

## వేప తినడం ఆరోగ్యదాయకం

మనదేశంలో ఆయుర్వేదానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. చైత్రమాసంలో వేపచెట్టుపై పసుపురంగు పువ్వు కనిపిస్తుంది. దీని రసం తాగడం వల్ల శరీరానికి మేలు జరుగుతుంది. అదేవిధంగా, చైత్రమాసంలోని ఎనిమిది రోజులు కూడా వేప ఆకులను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. వేప పువ్వు రసం తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుందాం. ఆయుర్వేద వైద్యులు అందించిన సమాచారం మేరకు.. వేప పవిత్రమైన వృక్షమని అన్నారు. అనేక వ్యాధులను నయం చేసే ఈ చెట్టు ఆయుర్వేదంలో చాలా ముఖ్యమైన చెట్టు. ముఖ్యంగా వేప లోపల ఉండే పువ్వు చైత్రమాసంలో ఎంతో ఉపయోగపడుతుంది. ఆ పువ్వుని తెలుగులో వేప పువ్వు అని కూడా అంటాం. వేప బెరడు కూడా ఉపయోగపడుతుంది. వేప వేరు కూడా ఉపయోగపడుతుంది. దాని ఆకులు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటాయి.

కడుపు సమస్యలకు ఉపయోగపడుతుంది: వేప పువ్వును ఎక్కువగా తీసుకోవడం వల్ల కడుపు సమస్యలకు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కడుపు మంట వల్ల వాంతులు వంటి సమస్యలు ఉన్నవారు ఈ వేప పువ్వులో రెండు చెంచాల వేప పువ్వు రసంలో చక్కెర లేదా తేనె కలిపి తీసుకుంటే ఉపశమనం కలుగుతుంది. అంతే కాకుండా అధికంగా తీసుకుంటే గ్యాస్ సమస్య రావచ్చు. కాబట్టి రెండు టీస్పూన్ల వేప పువ్వు రసాన్ని ఎక్కువగా తీసుకుంటే, దానిని నీటిలో కలిపి వాడవచ్చు.

మధుమేహ వ్యాధిగ్రస్తులకు గుణకం: మధుమేహం, మధుమేహం 140 కంటే ఎక్కువ ఉన్న వ్యక్తి దీనిని 15 రోజుల పాటు నిరంతరం సేవించడం, రోజూ మూడు కిలోమీటర్లు నడవడం ద్వారా మధుమేహాన్ని నివారించవచ్చు. అందుచేత చైత్రమాసంలో వేపపూలను 15 రోజులపాటు తింటే ఎంతో మేలు జరుగుతుంది. విపరీతమైన జ్వరం ఉన్నవారు కూడా ఈ పదిహేను రోజులు వేపపూవు సేవిస్తే ఏడాది పొడవునా జ్వరం ఉండదు.

చర్మ వ్యాధులకు గ్రేట్ రెమెడీ: వేప చాలా ప్రయోజనకరమైన చెట్టు. అప్పుడు వేప ఆకులు లేదా అందులోని పూలు కూడా ఆ చర్మవ్యాధికి బాగా ఉపయోగపడతాయి. కాబట్టి చర్మవ్యాధులకు ఇది గొప్ప ఔషధం అని కూడా అంటారు. తట్టు, తామర, కోరింత దగ్గు వంటి వ్యాధులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అలాంటివారు వేపపువ్వులను నెయ్యి పొడితో మరిగించి తీసుకుంటే చర్మవ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అంతే కాకుండా గ్యాస్ ఉన్నవారు ఎండుమిర్చి వేప పువ్వు లేదా పంచదార కలిపి తాగితే గ్యాస్ నుంచి ఉపశమనం లభిస్తుంది.






# ఫౌజీ సెట్స్‌లో ప్రభాస్ ఆతిథ్యం.. హీరోయిన్ ఇమాన్వీ ఫిదా

గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి హను రాఘవపూడి డైరెక్ట్ చేస్తున్న - ఫౌజీ. ఈ చిత్రంలో ఇమాన్వీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ప్రభాస్ ఇంటి నుంచి పసందైన రుచులతో కూడిన భోజనం సెట్స్‌కు వస్తుంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ప్రభాస్ తన ఆతిథ్యంతో ఊపిరాడకుండా చేస్తాడని ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు చాలా సందర్భాల్లో కూడా చెప్పారు. కాగా ఇప్పుడు ప్రభాస్ ఇంటి విందుకు ఫిదా అయిపోయిన వారి జాబితాలో ఫౌజీ హీరోయిన్ కూడా చేరిపోయింది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ రామోజీ ఫిలిం సిటీలో కొనసాగుతోంది. సెట్స్‌లో బ్రేక్ టైంలో ప్రభాస్ కిచెన్‌లో వండిన హెూం ఫుడ్‌ను ఆరగించింది ఇమాన్వీ. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో గ్లింప్స్ షేర్ చేసింది.రుచికరమైన యమ్మీ యమ్మీ భోజనం రుచి చూపించిన ప్రభాస్‌కు ధన్యవాదాలు అంటూ క్యాప్షన్ ఇచ్చింది. సీతారామం, రాధేశ్యామ్ లైన్‌లో వింటేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఫౌజీ సాగనుందట. ప్రభాస్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో సలార్ 2, సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో స్పిరిట్, మారుతి డైరెక్షన్‌లో రాజాసాబ్ సినిమాలు చేస్తున్నాడు.

# ఓహెూ రత్తమ్మ..



మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ నటిస్తున్న యూనిక్ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లైలా'. ఈ సినిమాలో ఈ యంగ్ హీరో సోను మోడల్, లైలాగా రెండు డిఫరెంట్ లుక్స్‌లో కనిపించడం చాలా ఆసక్తిని కలిగించింది. ఈ చిత్రానికి రామ్ నారాయణ్ దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. టీజర్, మొదటి రెండు పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది. శుక్రవారం థర్డ్ సింగిల్ ఓహెూ రత్తమ్మ విడుదలైంది. లియోన్ జేమ్స్ కంపోజ్ చేసిన ఓహెూ రత్తమ్మ అందరినీ అలరించే మాస్ ఫీస్ట్ అందిస్తుంది. పెంచల్ దాస్, మధుప్రియల జానపద శైలి వోకల్స్ ఈ పాటకు మరింత ఆకర్షణ తీసుకొచ్చాయి. విశ్వక్‌సేన్ ట్రెడిషినల్ నుంచి అల్ట్రా-స్టైలిష్ వరకు వివిధ రకాల లుక్స్‌తో ఆకట్టుకున్నారు. ఆకాంక్ష శర్మ తన గ్లామర్‌తో ఆకట్టుకుంది. లైలా ఫిబ్రవరి 14న బిగ్ స్క్రీన్స్ లో విడుదల కానుంది.

# నాని సినిమాలో మరో ఇద్దరు హీరోలు

'హిట్- 3' షూటింగ్‌లో బిజీబిజీగా ఉన్నారు నాని. దర్శకుడు శైలేష్ కొలను హిట్ ఫ్రాంచైజీలో ఇది మూడో భాగం. ఇందులో అర్జున్ సర్కార్ అనే పవర్‌ఫుల్ రోల్‌లో నాని కనిపిస్తారు. ఈ వేసవిలో ఈ సినిమా విడుదల కానుంది. ఇదిలావుంటే.. ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికరమైన వార్త ఒకటి ఫిల్మ్ సర్కిల్స్‌లో వినిపిస్తున్నది. ఈ సినిమాలో నానితోపాటు మరో ఇద్దరు యంగ్ హీరోలు కనిపించనున్నారట. వారెవరో కాదు. 'హిట్' సినిమా హీరో విశ్వక్‌సేన్. 'హిట్-2' కథానాయకుడు అడివి శేషు. కథ డిమాండ్ చేయడంతో వీరిద్దరూ ఈ సినిమా భాగం కావాల్సివచ్చిందని తెలుస్తున్నది. నాని, విశ్వక్, అడివి శేషు కాంబినేషన్ సీన్స్ ఆడియన్స్‌ని కట్టిపడేస్తాయట. అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఈ సినిమాలో శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే.



# వాలంటైన్స్ డే స్పెషల్.. 'హరిహర వీరమల్లు' నుంచి సెకండ్ సింగిల్ అప్‌డేట్

ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న ప్రాజెక్ట్‌లలో హరిహర వీరమల్లు ఒకటి. పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుపుకుంటుంది. ఈ సినిమాను 2025 మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు మేకర్స్. ఇప్పటికే మాట వినాలి అనే ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేసిన చిత్రయూనిట్ తాజాగా సెకండ్ సింగిల్ అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ సినిమా నుంచి కొల్లగొట్టినాదిరో అనే రెండో సింగిల్‌ను ఫిబ్రవరి 24న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా వాలంటైన్స్‌డేను పురస్కరించుకొని కొత్త పోస్టర్‌ను పంచుకుంది. జ్యోతి కృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.




# లైలా రివ్యూ: విశ్వక్ లేడి గెటప్‌లో అదరగొట్టాడా.?

భామనే సత్యభామనే, మేడం, చిత్రం భళారే విచిత్రం, రెమో..ఇవన్నీ హీరోలు అమ్మాయిల పాత్రలు ధరించి అలరించిన చిత్రాలు. ఈ తరహా చిత్రాలు తెలుగులో వచ్చి చాలా కాలమైయింది. ఇప్పుడా లోటుని భర్తీ చేయడానికి విశ్వక్ సేన్ 'లైలా'తో ప్రేక్షకులు ముందుకు వచ్చాడు. మాస్ ఇమేజ్ వున్న హీరో విశ్వక్. అలాంటి విశ్వక్ అమ్మాయి పాత్రలోకి మారడం ఆసక్తిని పెంచింది. ప్రచార చిత్రాలతో పాటు, ఈ క్యారెక్టర్ తన కెరీర్ లో గుర్తిండిపోతుందని స్వయంగా విశ్వక్ చెప్పడం బజ్ ని క్రియేట్ చేసింది. మరి విశ్వక్ నమ్మకం నిజమైయిందా ? నిజంగా లైలా విశ్వక్ కెరీర్ లో మెమరబుల్ సినిమానా? రివ్యూలో చూద్దాం. కథ: సోనూ (విశ్వక్ సేన్ )పాతబస్తీలో ఫేమస్ బ్యూటీషియన్. దిల్ దార్ యాటిట్యూడ్ లోకల్ మోడల్. బ్యూటీ పార్లర్ తనకి బిజినెస్ మాత్రమే కాదు అదొక సెంటిమెంట్. అనుకోని పరిస్థితిలో సోను ఓ సమస్యలో పడతాడు. ఆ సమస్య నుంచి తెలివిగా తప్పించుకోవడానికి లైలా అవతారం ఎత్తుతాడు. తర్వాత ఏం జరిగింది ? అసలు సోనుకి వచ్చిన సమస్య ఏమిటి ? లైలా గెటప్ తో తనకి ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి? చివరికి ఆ సమస్యని ఎలా పరిష్కరించాడనేది తెరపై చూడాలి.

**విశ్లేషణ :** కథలో భాగంగా ఇతర పాత్రలని మభ్యపెట్టడానికి హీరోలు మహిళలుగా మారాల్సివస్తుంది. పైన ప్రస్థావించిన దాదాపు సినిమాలన్నీ ఇదే తరహా అల్లికతోనే వుంటాయి. అయితే ఓ పాత్ర అమ్మాయి గా మారడానికి కారణం, మారిన తర్వాత ఆ పాత్ర ప్రేక్షకులని ఆకట్టుకునే తీరులో వైవిధ్యమే సినిమా విజయాన్ని నిర్ణయిస్తుంది. కథ పరంగా చూస్తుంటే లైలా కూడా ఓ రొటీన్ లేడి గెటప్ మూవీనే. కథలో ఓ ప్రత్యేకమైన పాయింట్ ఏమీ కనిపించదు. దర్శకుడు కేవలం వినోదంపైనే ఆధారపడి సినిమా అంతా నడిపాడు. అయితే అ వినోదంలో సహజత్వం లోపించింది. దాదాపు సన్నివేషాలు సరిగ్గా పండలేదు. సోను క్యారెక్టర్ పరిచయం, ఓ సాంగ్, ఫైట్, లవ్ ట్రాక్.. ఇలా రొటీన్ మూసలో కథ మొదలౌతుంది. హైదరబాదీ నేపథ్యంలో వచ్చే కొన్ని కామెడీ సీన్స్ నవ్వించినప్పటికీ అవేవి కథ గమనానికి కలిసిరావు. ఇక సినిమాలో మెయిన్ ఎట్రాక్షన్ లైలా పాత్ర సెకండ్ హాఫ్ లో తెరపైకి వస్తుంది. విశ్వక్ లైలా గా కనిపించేడమే సర్ ప్రైజ్ అనుకున్నారేమో కానీ దర్శకుడు ఆ పాత్ర చుట్టూ సరైన కథనం అల్లుకోలేదు. ఒక దశలోకి వచ్చేసరికి సినిమా పూర్తిగా ఊహకు అందిపోతుంది. లైలా పాత్రలో విశ్వక్ మంచి ఎఫర్ట్ పెడుతున్నప్పటికీ నిస్తేజమైన కథనం, పాత్రలతో ప్రేక్షకులు కొరుకునే వినోదం ఇవ్వడంలో గాడితప్పుతుంది.

నటీనటులు: నటన పరంగా విశ్వక్ కష్టాన్ని మెచ్చుకోవాల్సిందే. సోను పాత్ర తనకు అలవాటైనదే. ఆ పాత్రలో తన ఎనర్జీ బావుంది. తన స్టయిల్ క్యారెక్టర్ కి సరిగ్గా నప్పింది. లైలా లాంటి క్యారెక్టర్ చేయాలంటే యాక్టర్ కి ధైర్యం కావాలి. చాలా డేరింగ్ తో ఆ క్యారెక్టర్ చేశాడు. తన వరకూ డైరెక్టర్ ని ఫాలో అవుతూ వెళ్ళాడు. క్యారెక్టర్ లో తన ఎఫర్ట్ కనిపిస్తుంది. రెండు పాత్రలకు తగిన న్యాయం చేశాడు. ఆకాంక్ష శర్మ ది గ్లామరస్ రోల్. బబ్లూ పృధ్వీరాజ్ పాత్ర ఓకే అనిపిస్తుంది. అభిమన్యు సింగ్ కామెడీ అక్కడక్కడా నవ్విస్తుంది. మిగతా నటులు పరిధిమేర కనిపిస్తారు.

టెక్నికల్ గా ఎలా వుంది: లియోన్ జేమ్స్ మ్యూజిక్ ఎనర్జీటిక్ గా వుంది. పాటలు అలరిస్తాయి. అయితే కథలో బలం లేకపోవడంతో బీజీఎం పార్ట్ తేలిపోయిన ఫీలింగ్ కలుగుతుంది. రిచర్డ్ ప్రసాద్ విజువల్స్ డీసెంట్ గా వున్నాయి. షైన్ స్క్రీన్ బ్యానర్ నిర్మాణ విలువలు కథకు తగట్టుగా వున్నాయి. యూత్ ఫుల్ సినిమా అన్నారు కానీ చాలా చోట్ల అడల్ట్ డైలాగ్స్ వినిపిస్తాయి. దర్శకుడు రామ్ నారాయణ్ కథ, కథనం ఇంకాస్త దృష్టి పెట్టివుంటే లైలా ఇంకాస్త మెరుగ్గా అలరించేది.

ప్లస్ పాయింట్స్
విశ్వక్ నటన, లైలా గెటప్
కొన్ని కామెడీ సీన్స్
మ్యూజిక్, నిర్మాణ విలువలు



నూతన రథం నిర్మాణానికి...

## భక్తుల విరాళం



ఉరవకొండ (అనంత భూమి): ప్రసిద్ధి చెందిన ఉరవకొండ మండలం చిన్నహొతివిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి నూతన రథం నిర్మాణానికి అల్లూరు భక్తులు తమ వంతు విరాళం అందజేశారు. ఈ విషయాన్ని ఆలయ ఈవో సాకే రమేష్ బాబు బుధవారం ఒక ప్రకటన మూలంగా వివరించారు. అనంతపురం నగరానికి చెందిన ఉరవకొండ సెంట్రల్ హై స్కూలు ప్రధానోపాధ్యాయురాలు పి.రాజేశ్వరి, పి. నాగభూషణం రూ. 10,101-00, బెంగళూరు నగరానికి చెందిన పత్తిపాటి వరలక్ష్మి రూ. 10,000-00 ఉరవకొండ పట్టణానికి చెందిన మీసుగ దంగూరు సుంకన్న రూ. 5,011-00 విరాళంగా అందజేశారని ఆయన తెలిపారు.

మారెమ్మ దేవి జాతరలో పాల్గొన్న...

## మెట్టు విశ్వనాథ్ రెడ్డి



డి హీరేహాళ్( అనంతభూమి:- మండల పరిధిలోని మడేనహళ్లి గ్రామం నందు మారెమ్మ దేవి జాతరకు రాయదుర్గం నియోజకవర్గం వై ఎస్ ఆర్ సి పి సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి తనయుడు నియోజకవర్గం %హా=% కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, మెట్టు విశ్వనాథ్ రెడ్డి పాల్గొన్నారు. మారెమ్మ దేవస్థానం లో మంగళ హారతి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజలు, మండల ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు,వైసీపీ కుటుంబ సభ్యులు,ఇతర ముఖ్య నాయకులు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకులందించే సేవలపై...

## అవగాహన కలిగి ఉండాలి



రాప్తాడు, (అనంతభూమి): బ్యాంకులందించే సేవలపై ఖాతాదారులు అవగాహన కలిగి ఉండాలని రాప్తాడు కెనరా బ్యాంకు సీనియర్ మేనేజర్ డి. వెంకటసుబ్బయ్య సూచించారు. ఈసందర్భంగా బుధవారం బ్యాంకు సేవలపై ఆయన కెనరాబ్యాంకు మేనేజర్ ఆర్.వెంకటకృష్ణ, సర్కిల్ ఆఫీసు మేనేజర్ బిజిలిరూప, బ్యాంకు సిబ్బందితో కలిసి రాప్తాడులో ప్రజలకు, ఖాతాదారులకు అవగాహన కల్పించారు. పొదుపు మహిళలకు అందించే సదుపాయాలు, పథకాలు, సైబర్ నేరాలు, సామాజిక భద్రత కార్యక్రమాల గురించి తెలియజేశారు. ఆధార్ సీడింగ్, పెన్షన్ సంబంధిత సేవలతో సహా విస్తృత శ్రేణి సేవలను అందిస్తున్నామన్నారు. గ్రామీణ జనాభా ఆర్థిక సాధికారతకు తమవంతు తోడ్పడుతున్నామన్నారు. బ్యాంకు ప్రతినిధుల ద్వారా ఖాతాదారులకు అందిస్తున్న ఇంటి వద్దనే బ్యాంకింగ్ సేవలు, డెబిట్ కార్డులు, క్రెడిట్ కార్డులు, ఆర్టీజీఎస్, నెఫ్ట్, పీఓఎస్, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఎస్ఎంఎస్ అలర్ట్ మొదలైన విషయాలపై గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించారు.

ముగిసిన బీసీ లోన్ల లబ్ధిదారుల...

## దరఖాస్తులు పరిశీలన

: ఎంపీడీవో సాయి మనోహర్



ధర్మవరం (అనంతభూమి): ప్రభుత్వ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో బీసీ లోన్లకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల యొక్క విద్యార్హత కుల, ఆదాయం తదితర సర్టిఫికెట్లను ఎంపీడీవో సాయి మనోహర్ ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ బ్యాంకుల మేనేజర్లు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో సాయి మనోహర్... మాట్లాడుతూ మొత్తం ఈ బీసీ లోన్లకు 673 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారని, ఇందులో భాగంగా ఈనెల 18వ తేదీ, 19వ తేదీ దరఖాస్తుల పరిశీలనలో 512 మంది లబ్ధిదారులు హాజరు కావడం జరిగిందని వారు తెలిపారు. ఈ లోన్ల దరఖాస్తుల పరిశీలన సజావుగా నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి లబ్ధిదారుడు సబ్సిడీ కోసం కాకుండా ఇండస్ట్రీ యూనిట్ స్థాపించాలన్న ధ్యేయంతో అందరూ ముందుకు రావాలని వారు తెలిపారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్ లో భాగంగా ఈ లోన్ల ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. స్వయం ఉపాధి పనులు చేయి తొ కొరకే ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ బీసీ లోన్ల ప్రక్రియ ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్కరూ కూడా ఒక ఉపాధిని కల్పించుకొని తమ కుటుంబాన్ని పోషించుకునే అవకాశం రావడం మంచి శు భదాయకమని తెలిపారు. తదుపరి వివిధ బ్యాంకుల మేనేజర్లు ఈ లోన్ల ప్రక్రియపై తగు సూచనలు ఇచ్చి, ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే జీవితం సుఖవంతమవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది, పట్టణ వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయ మెలుకువలు పాటిస్తూ...

# ఆశించిన దిగుబడులను సాధించాలి

- ప్రతి రైతుకు గుర్తింపు సంఖ్య తప్పనిసరి - జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ
- నీలూరులో పొలం పిలుస్తోంది తనిఖీ




పామిడి (అనంతభూమి): రైతులు వ్యవసాయ మెలుకువలు పాటిస్తూ సాగుచేసిన పంటల్లో ఆశించిన దిగుబడులను సాధించాలన్నదే మా అభిమతం అని ఈక్రమంలో వారికి అవసరమైన సలహాలు సూచనలు అందిస్తున్నామని జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ పేర్కొన్నారు. మండల పరిదిలోని బుధవారం మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర ఆద్వర్యంలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ తనిఖీ చేసిన అనంతరం రైతులతో సమావేశం అయ్యారు. ఈసందర్బంగా ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను తెలుసుకుంటూ ఆధునిక పద్దతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ సాదించేలా రైతుల్లో అవగాహన పెంపొందించటమే 'పొలం పిలుస్తోంది' ముఖ్యఉద్దేశ్యం అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు పట్టాదారు పాసుపుస్తకం కలిగిన ప్రతి రైతుకు గుర్తింపు సంఖ్యను నమోదు చేసుకోవాలన్నారు. రైతులకు ప్రత్యేకంగా గుర్తింపు సంఖ్యను ఇవ్వటం ద్వార వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా అందుబాటులోకి తీసుకురావటం జరుగుతుందన్నారు. పిఎం కిసాన్, ఇన్పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్, సబ్సీడీ విత్తనాలు, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో పంట ఉత్పత్తుల అమ్మకాలు ఇతరత్ర వాటికి రైతుకు గుర్తింపు సంఖ్య తప్పనిసరి అన్నారు. పట్టాదారు పాసుపుస్తకం, ఆధారుకార్డు, ఆధారుకార్డుకు అనుసంధానమైన మొబైల్ నెంబరుతో రైతులు రైతు సేవా కేంద్రంలోని వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చటమే ప్రభుత్వ లక్ష్యం అంటూ రైతులు సాగు చేసిన పంట పొలాల్లో ఏ పంటకు ఏ మందులను వాడాలి.. ఎప్పుడు వాడాలో వివరించారు. ఈకార్యక్రమంలో రైతులు రమణారెడ్డి, హరినాథరెడ్డి, నారాయణరెడ్డి, దేవేంద్రరెడ్డి, రాఘవ, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్నే దిక్కరిస్తున్న వైఎస్ జగన్‌కు...

# రాష్ట్రంలో ఉండే అర్హత లేదు

- స్పష్టం చేసిన ప్రభుత్వ విప్ కాలవ



రాయదుర్గం (అనంతభూమి):- పట్టణం లోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో బుధవారం నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో జగన్ దుశ్శాసనుడి పాత్ర పోషిస్తున్నాడని ధ్వజమెత్తారు. శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న పోలీసులనే బట్టలు ఊడదీయించి బజారు కీడుస్తానంటూ చేసిన హెచ్చరికలు సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయన్నారు. బాధ్యత కలిగిన ఓ మాజీ ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే ఇలాంటి వ్యాఖ్యాలు చేయడం ఆయన పైశాచిక మనస్తత్వానికి నిదర్శనమని దుయ్యబట్టారు. ఇలాంటి వ్యక్తి ఎమ్మెల్యేగా కూడా అనర్హుడని కాలవ స్పష్టం చేశారు. తిరిగి తానే అధికారంలోకి వస్తానంటూ జగన్ పగటికలలు కంటూన్నారన్నారని, రాబోయే 20 ఏళ్లు చంద్రబాబే ముఖ్యమంత్రిగా కొనసాగుతారన్నారు. ఏ పార్టీలోనైనా సాధారణంగా నేరారోపణలు ఎదుర్కొంటున్న నేతలను పార్టీ కార్యక్రమాలకు దూరంగా పెట్టడం ఆనవాయితీ అన్నారు. తరువాత విచారణలో నేరం రుజువైతే క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు. జగన్ పాలనలో టిడిపి కార్యాలయంపై దాడులు చేయించిన వల్లభనేని వంశీని అరెస్ట్ చేస్తే జైల్ కు వెళ్లి అతన్ని పరామర్శించడం చూస్తుంటే జగన్ నేరస్తులకు కొమ్ముకాస్తున్నట్లు స్పష్టం అవుతోందన్నారు. చట్ట సభలో మహిళల పట్ల నీచమైన బాషను వాడిన, దళిత యువకున్ని నిర్బంధించి వేధించిన నేరస్థున్ని వెనకేసుకురావడం చూస్తుంటే వికృత మనస్తత్వం ఉన్నవారికి జగన్ రక్షకుడిగా తయారైనట్లు అనిపిస్తోందన్నారు. వ్యవస్థలను భయపెట్టడం, నేరస్తులను ప్రోత్సహిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం, అత్యంత క్రూరమైన నేరస్థుల మనస్తత్వమని కాలవ ఆరోపించారు. తన ఐదేళ్ల పాలనలో జగన్ రాష్ట్రాన్ని అన్నివిధాలా దివాళా తీయించారన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో పాటు తన అనుభవం, పాలనా సామర్థ్యంతో చంద్రబాబు రాష్ట్రంలో పాలనను ఇప్పుడిప్పుడే గాడిలో పేడుతున్నారన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్టంలో ప్రజారంజకమైన పాలన నడుస్తోందన్నారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లటంతో పాటు నేరస్థుల పట్ల కఠినాతి కఠినంగా వ్యవహరించడం జరుగుతోందన్నారు. తప్పు చేసేవారు భయపడే విధంగా పాలన సాగుతోందని, ప్రజలు బాబు పాలనను విశ్వసిస్తోన్నారన్నారు. జగన్ చెత్త బెదిరింపులకు పోలీసులు బెదరరని హెచ్చరించారు.

"గ్రామీణ భారత మహోత్సవం-ఆంధ్రప్రదేశ్ 2025"కు...

## పోటెత్తిన మహిళలు

- ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేసిన స్టాల్స్ మహిళలతో రద్దీ
- ఆదివారంతో ముగియనున్న గ్రామీణ భారత్ మహోత్సవం- ఆంధ్రప్రదేశ్ 2025
- ఇప్పటి వరకు రూ. 35 లక్షల ఆదాయం 10 వేల మంది సందర్శన
- మురారీ మోహన్ బెహ్రా, నాబార్డు డీజీఎం




విజయవాడ (ఏపీ ఎమ్మెస్ ప్రతినిధి):ఎంతో ప్రతిష్టాత్మక్మంగా ప్రారంభమైన "గ్రామీణ భారత మహోత్సవం - ఆంధ్రప్రదేశ్ 2025" ను ఈ నెల 14 న మేరిస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో ప్రారంభించడం జరిగిందని నాబార్డు డీజీఎం మురారీ మోహన్ బెహ్రా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ భారతదేశ ఉత్పత్తులను ప్రోత్సహించే లక్ష్యంతో ఏర్పాటైన ఈ ప్రదర్శన ను ఇప్పటి వరకు 10 వేల మంది సందర్శించగా వివిధ వస్తువుల కొనుగోళ్ల ద్వారా రూ. 35 లక్షల ఆదాయం వచ్చిందన్నారు. నగర ప్రజలతోపాటు రాష్ట్రంలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన వారికి వివిధ రాష్ట్రాల నుంచి ఏర్పాటైన కళాఖండాలు, వస్త్రాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయన్నారు. దేశంలోనే వివిధ రాష్ట్రాల నుంచి నైపుణ్యం కలిగిన చేనేత మరియు హస్త కళాకారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన వస్తువులు ఇందులో ప్రదర్శిస్తున్నారన్నారు.. గ్రామీణ భారతదేశ అభివృద్ధి కోసం నాబార్డు చేస్తున్న సమగ్ర కృషిని నగర ప్రజలు మరింత ఆదరించాలన్నారు. ఈ రాష్ట్ర స్థాయి ప్రదర్శన ఈనెల 24 (ఆదివారం) తో ముగియనున్నదని నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రదర్శనలో రాష్ట్ర సాంప్రదాయ హస్తకళల్లో మంగళగిరి పట్టు, ఉప్పాడ, పొందూరు ఖద్దరు, తెలంగాణ ప్రత్యేకతలైన నారాయణపేట సిల్క్ %డ% కాటన్ చీరలు ఉన్నాయన్నారు. అలాగే శ్రీకాకుళంలోని సిక్కోలు కాటన్ చీరలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. తిరుపతికి చెందిన బాలాజీ హస్త కళలు, ధర్మవరం పట్టు చీరలు, శ్రీ బాలాజీ కాటన్ సిల్క్, కొండపల్లి, ఏటికొప్పాక వంటి సంప్రదాయ కళాఖండాలతో పాటు, తమిళనాడు నుండి ప్రత్యేకంగా వచ్చిన నవసారిగై ఆపో పట్టు చీరలు కూడా ఈ ప్రదర్శనలో ప్రాముఖ్యత సంతరించుకున్నాయన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో...

## సిమెంటు రోడ్డు పనులు ప్రారంభం

- ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ మాధవి



ధర్మవరం (అనంతభూమి): ధర్మవరం ప్రభుత్వ ఏరియాల్ ప్రభుత్వ ఆసుపత్రిలో గత కొన్ని సంవత్సరాలుగా సిమెంట్ రోడ్డు లేకపోవడం వల్ల రోగులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనేవారు. దీంతో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత 23 లక్షల నిధులు మంజూరు చేసింది. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న సిమెంట్ రోడ్డు పనులను ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ మాధవి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వం ద్వారా వచ్చిన నిధులతో ప్రభుత్వ ఆసుపత్రిలో కొంతవరకు సిమెంట్ రోడ్డు, పంబ్లింగ్, సివిల్ వర్క్స్, ఎలక్ట్రికల్ వర్క్స్ తదిత ర పనులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆసుపత్రికి మరిన్ని నిధులు కావాలన్న ప్రతిపాదనలు కూడా పంపడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముత్యాలప్ప నాయుడు, హెడ్ నర్సు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలిపై దాడి..

- బంగారు గొలుసు, గాజులు చోరీ

ఓబుళదేవరచెరువు(అనంతభూమి): వృద్ధురాలిపై దాడి చేసి బంగారు చైను, బంగారు గాజులు లాకెళ్లిన సంఘటన పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. బాధితురాలి లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు.. ఎస్ఐ మల్లికార్జున రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. రాత్రి పొద్దుపోయాక గుర్తుతెలియని వ్యక్తులు లక్ష్మమ్మ అంటూ ఇంటి తలుపులు తట్టారు. ఎవరో తెలిసిన వాళ్ళే ఉంటారని ఇంటి తలుపు తెరిచింది. దీంతో దుండగుడు తమ వెంట తెచ్చుకున్న సుత్తితో బలంగా కొట్టారు. దీంతో లక్ష్మమ్మ తలకు తీవ్ర రక్త గాయమై అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. లక్ష్మమ్మ మెడలో ఉన్న బంగారు గొలుసు, చేతి గాజులు లాక్కొనివెళ్లారు. విషయాన్ని కుటుంబ సభ్యులకు ఆలస్యంగా చెప్పడంతో హుటాహుటిన లక్ష్మమ్మను చికిత్స నిమిత్తం కదిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి తెలిపారు.

ఇంజనీరింగ్ ఒప్పంద సిబ్బందికి...

## సంక్షేమ పథకాలు వర్తింప చేయాలి



హిందూపురం (అనంత భూమి): హిందూపురం ఎమ్మెల్యే పద్మ విభూషణ్ బాలకృష్ణ యొక్క సలహాదారులు శ్రీనివాస రావుకు ఏఐటీయూసీ అనుబంధం గల ఇంజనీరింగ్ సెక్షన్ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ మరియు మున్సిపల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ వారు రాష్ట్ర ఏఐటీయూసీ పిలుపు మేరకు బుధవారం వినతిపత్రం అందించడం జరిగినది. ఇందులో ఇంజనీరింగ్ సెక్షన్ యూనియన్ అధ్యక్షులు అఖిల్ రాజు, ఉపాధ్యక్షులు రంజాని, కార్యదర్శి టి.సుబ్రమణ్యం, శానిటేషన్ సెక్షన్ యూనియన్ అధ్యక్షులు ముత్యాలప్ప, కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల వేతనాల చెల్లింపులు, పనుల అప్పగింత నిర్వహణ, సాంఘిక భద్రత మున్సిపల్ శాఖకే పూర్తి బాధ్యతలు ఉండాలని ప్రైవేట్ కంపెనీ / ఏజన్సీలకు అప్పజెప్పొద్దని ఏపి సి ఓ యస్ అవుట్సోర్సింగ్ ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు.ఇంజనీరింగ్ కార్మికుల వేతనాల పెంపుకై గత సమ్మెలో నాటి ప్రభుత్వంతో అంగీకారమైన అగ్రిమెంట్ మేరకు వేతనాలు పెంచివ్వాలని నూతన జనాభా ప్రాతిపదికన ప్రకారం కార్మికులను పెంచాలని,ఇంజనీరింగ్ ఒప్పంద సిబ్బందికి సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని వివరించారు.ఏడాదికాలంగా పెండింగ్లో ఉన్న మరణించిన మరియు రిటైర్మెంట్ అయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు.

స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలకు...

## ఇంటర్వ్యూలు

: మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్



ధర్మవరం (అనంతభూమి):. స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలకు ఈనెల 20వ తేదీ మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 10 గంటల కు,మధ్యాహ్నం 3 గంటలకు రెండు దపాలలో ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ... బీసీ, ఈ బీసీ, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, కాపు, మేదర, కుమ్మర, కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారందరూ కూడా తప్పక హాజరు కావాలని తెలిపారు. వార్డు నెంబర్ 1 నుండి 20వ వార్డు వరకు దరఖాస్తుదారులు ఉదయం 10 గంటలకు, వాడు 21 నుండి 45 వ వార్డు వరకు దరఖాస్తుదారులు మధ్యాహ్నం మూడు గంటలకు హాజరు కావాలని తెలిపారు. అదేవిధంగా దరఖాస్తుదారులు ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు, జన్మదిన ధ్రువీకరణ పత్రం, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంకు అకౌంట్ పుస్తకం, ఒరిజినల్ డాక్యుమెంట్స్ తీసుకొని హాజరు కావాలని తెలిపారు. మెడికల్ షాపులకు దరఖాస్తు చేసుకున్న వారు బీఫార్మసీ డి ఫార్మసీ సర్టిఫికెట్లు తీసుకొని రావలెనని తెలిపారు.

శుభ కార్యక్రమాలలో...

## నియోజక వర్గం ఇంచార్జ్ దీపిక



చిలమత్తూరు(అనంత భూమి): హిందూపురం నియోజక వర్గం చిలమత్తూరు మండలం చాగలేరు గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి భార్య కాంచన రెడ్డి శ్రీమంతం కార్యక్రమంలో హిందూపురం నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త టి.యన్.దీపిక హాజరై ఆశీర్వదించారు. అదే విధంగా ఇదే మండలం మరసనపల్లి పంచాయితీ భూమయ్యగారిపల్లి కిరణ్ వెడ్స్ అశ్విని వివాహ కార్యక్రమానికి కూడా దీపిక హజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, కన్వీనర్ రామకృష్ణారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు శేఖర్ రెడ్డి, సానే రంగారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు షాకీర్, రంగారెడ్డి,రామ్ రెడ్డి, రవి, సుబ్బిరెడ్డి, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జరిగిన చత్రపతి శివాజీ మహారాజ్ 398వ...

## జయంతి వేడుకలు



ధర్మవరం (అనంతభూమి) : పట్టణంలోని నేసే పేటలో వెలిసిన శ్రీ అంబా భవాని దేవాలయము నందు సకుల సాలె, మరాఠీ సంఘం ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ 398వ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. తదుపరి ఆలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేస్తూ శివాజీ చరిత్రను తెలిపారు. పట్టణంలోని పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. మండల పరిధిలోని గోట్లురు గ్రామంలో గల శివాజీ విగ్రహానికి పాలాభిషేకంతో పాటు పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. తదుపరి అక్కడ గల అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం బిజెపి నియోజకవర్గ , ఎన్డీఏ కార్యాలయ మంత్రి హరీష్ బాబు, బిజెపి పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు జి. చంద్ర, స్వకుల సాలే సంఘము నాయకులు సరోడే కృష్ణమూర్తి, జూజారు నాగరాజు, కామ్లే లక్ష్మణరావు ,సరోదే భుజంగరావు, సునీల్, ఈశ్వర్, మరాఠీ సంఘం నాయకులు ఎం. జె. హరి, ప్రకాష్ రావు, పెద్ద వెంకటేష్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన జ్యోతి కార్యక్రమం పైశిక్షణ



మడకశిర(అనంత భూమి):మండలంలోని అంగన్ వాడీ కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి కార్యక్రమం పై బుధవారం పట్టణంలోని ఉపాధ్యాయ భవన్ లో శిక్షణ తరగతులు జరిగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ రాజ్ కుమార్ ఎంఈఓలు శ్రీనివాస్ భాస్కర్, నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఈ శిక్షణ తరగతులు జరిగాయి.అంగన్ వాడీ కేంద్రాల్లోని 3 నుండి 6 సంవత్సరాల చిన్నారుల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై అంగన్ వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. చిన్నారుల అభివృద్ధికి శిక్షణ పొందిన అంగన్ వాడీ కార్యకర్తలు కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ట్రైనర్లు శివప్రసాద్, ఎన్ సి వెంకటరాముడు,మధు, సూపర్ వైజర్ శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

### సొంత నిధులతో నిర్మించిన ఇంటిని...

## ప్రారంభించిన ఎమ్మెల్యే రాజు



మడకశిర (అనంత భూమి): మడకశిర మండలం ఆమిదాల గొంది పంచాయితీ హెచ్ఆర్ పాలెం గ్రామంలో సొంత నిధులు వెచ్చించి నూతనంగా నిర్మించిన ఇంటిని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ప్రారంభించారు. గత ఎనిమిది సంవత్సరాలుగా సొంత ఇల్లు లేకపోవడంతో చిన్న బాత్రూం లోనే నివాసముంటున్న విషయాన్ని గత ఐదు నెలల క్రితం మీడియా వెలుగులోకి తీసుకుని వచ్చింది. దీనికి స్పందించిన ఎమ్మెల్యే రాజు వెంటనే ఆ గ్రామంలో పర్యటించి బాత్రూంలో నివాసం ఉన్న నరసింహమూర్తి, లక్ష్మీదేవి కుటుంబాన్ని పరామర్శించి ఆయన ఆర్థిక పరిస్థితి స్థితిగతులను అడిగి తెలుసుకుని వెంటనే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వారికి ఇంటి పట్టా మంజూరు చేయించారు. అంతేకాక ఎమ్మెల్యే రాజు సొంత నిధులు వెచ్చించి ఇల్లు సైతం నిర్మాణం చేయించి లబ్ధిదారునికి గృహప్రవేశం చేసి బుధవారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా నరసింహమూర్తి, లక్ష్మీదేవి కుటుంబం ఇల్లు లేక బాత్రూంలో ఉంటున్నారని ఇంటి కోసం గత ప్రభుత్వంలో రెండుసార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇల్లు మంజూరు చేయలేదని లబ్ధిదారుడు పేర్కొనడం జరిగిందని దీంతో తన మనసు కలచి వేసి తన సొంత నిధులతో ఇల్లు నిర్మాణం చేయించి ఇస్తున్నామని తెలిపారు. నరసింహమూర్తి ఉపాధి కోసం బెంగళూరు వెళ్లి పనిచేసుకుంటూ జీవనం సాగిస్తుండేవాడని అతను ఇక్కడికి వస్తే భార్య పిల్లలతో గడపడానికి స్థలం కూడా ఇబ్బందిగా ఉన్నది చూసే తన ప్రభుత్వం నుండి ఇల్లు మంజూరు చేయించడానికి చర్యలు తీసుకొని అందులో భాగంగానే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఇంటి పట్టా ఇవ్వడం జరిగిందని. ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయడానికి ఇంకా కాస్త సమయం పడుతుంది అనే ఉద్దేశంతో ఇప్పటికే ఆయన పడుతున్న ఇబ్బందులను గమనించి ఆలస్యం చేయడం బాగా ఉండదని భావించి తన సొంత నిధులతో ఇంటిని నిర్మాణం చేయించి ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే రాజా పేర్కొన్నారు. రానున్న ఏప్రిల్ మాసం నుండి అర్హులైన పేదలందరికీ ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద ఇల్లు మంజూరు చేయు విధంగా ప్రభుత్వం కూడా చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు. అర్హులైన వారికి ఇల్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం మార్గదర్శకాలను సైతం ఇప్పటికే విడుదల చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### టీ టైం లో ప్రజల సమస్యలు తెలుసుకున్న...

## ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

– టీ తాగుతూ సామాన్యులతో మమేకం



మడకశిర (అనంత భూమి): మడకశిర పట్టణంలో బుధవారం ఉదయం టీ టైం కార్యక్రమంలో భాగంగా మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మడకశిర పట్టణంలోని అమరాపురం బస్టాండులో శ్రీ వడిసి లమ్మ దేవస్థానం దగ్గర టీకొట్టు వద్ద టీ తాగుతూ ప్రజలు మధ్య కూర్చుని,వృద్ధులు, వికలాంగులు, రైతులతో మమేకమై వారి సాధక బాధలను అడిగి తెలుసుకున్నారు.మడకశిర పట్టణంలోని మారుతి నగర్ లో నివాసం ఉన్న ఒక హమాలీ మూటలు మోసుకుంటూ జీవనం సాగించే వాడినని ప్రస్తుతం అనారోగ్య కారణాల వల్ల పనిచేయలేకపోతున్నానని ఎమ్మెల్యే తో మొరపెట్టుకున్నారు. వీలైనంత త్వరలో నీకు పెన్షన్ వచ్చే విధంగా సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యేలు కోరారు. ఇందుకు ఎమ్మెల్యే రాజు స్పందించి మార్చి నెల తర్వాత కొత్త పెన్షన్ మంజూరు చేస్తామని అందులో మీకు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. బేగర్లపల్లి గ్రామానికి చెందిన రైతు రవి వ్యవసాయ భూమి ఉందని నీరు లేక వ్యవసాయం చేయడం లేదని పొలంలో బోర్లు వేయించమని అడుగగా వెంటనే రైతుకు పొలంలో బోర్లు వేయించే విధంగా చూడాలని అధికారులకు తెలియజేశారు. 14వ వార్డు చెందిన మరో వ్యక్తి గత మూడు సంవత్సరాల క్రితం తనకు పక్షవాతం ఏర్పడిందని దీంతో ఇబ్బంది పడుతున్నానని తనకు ఆధార్ కార్డులో వయస్సు లేని కారణంగా పెన్షన్ రావడంలేదని కావున తన జీవనోపాధికి చేయూత కల్పించాలని కోరడంతో ఆ వ్యక్తికి అన్న క్యాంటీన్ వద్ద సెక్యూరిటీ గార్డ్ గా నియమించుకోవాలని అక్కడి నిర్వాహకులకు ఎమ్మెల్యే తెలియజేశారు. వారితోపాటు మరి కొంతమంది పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజల సైతం ఎమ్మెల్యే వద్ద వెళ్లి వారు ఎదుర్కొంటున్న సమస్యలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని విన్నవించుకోవడం జరిగింది. గ్రామంలో ప్రస్తుత రాజకీయ పార్టీల యొక్క పరిస్థితుల గురించి కూడా పలువురి వద్ద ఎమ్మెల్యే రాజు అడిగి తెలుసుకున్నారు. అంతేకాక అధికార పార్టీ గురించి ప్రజలు ఏమనుకుంటున్నారు అన్న విషయాలపై ఆరా తీసి తెలుసుకోవడం జరిగింది.

# ఎస్సీల ఆర్థికాభివృద్ధే ప్రధాన ధ్యేయం

- గతం కన్నా మిన్నగా మెరుగైన అవకాశాలు కల్పిస్తాం
- ఏపీ మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ కుమార్



అనంతపురం,(ఏపీ ఎమ్మెస్ ప్రతినిధి(: ఎస్సీల ఆర్థికాభివృద్ధే ప్రధాన ధ్యేయంగా పనిచేయనున్నా మని ఏపీ మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ కుమార్ తెలిపారు. బుధవారం మధ్యాహ్నం స్థానిక దామోదరం సంజీవయ్య భవనంలోని ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చాంబర్లో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ కుమార్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఎస్సీ కార్పొరేషన్ బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు.ఎస్సీలకు చెందిన మాల, మాదిగల ఆర్థిక అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నా మన్నారు. గతం కన్నా మిన్నగా వారికి మెరుగైన అవకాశాలు కల్పిస్తామన్నారు. వారి ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా తాము పనిచేస్తామన్నారు. అందులో భాగంగానే క్షేత్రస్థాయిలో పర్యటించి ఎస్సీలకు సంబంధించిన అన్ని అంశాలపై లోతైన అధ్యయనం చేస్తున్నామన్నారు. కార్పొరేషన్ కార్యాలయాల్లో ఎస్సీలకు అందిస్తున్న పథకాలు,సేవలపై సమీక్షాసమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూపొందించిన విజన్ డాక్యుమెంట్ , 2047 లో భాగంగా ఎస్సీ కుటుంబాల నుంచి పారిశ్రామిక వేత్తలను తయారు చేస్తామన్నారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వారికి ఆసక్తి ఉన్న రంగంలో వారిని తీర్చిదిద్ది పారిశ్రామికవేత్తలుగా తయారు చేసేందుకు తగిన ఆర్థిక సహాయాన్ని అందిస్తామన్నారు. గత పాలకులు ఐదేళ్లపాటు సబ్ ప్లాన్ నిధులను ఇష్టానుసారంగా ఇతర పథకాలకు మళ్లించారని, ఎస్సీలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించకుండా నిర్లక్ష్యం చేశారని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగాఏపీ మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కె.కమలమ్మ మాట్లాడుతూ, అనంతపురం జిల్లాకు విచ్చేసిన చైర్మన్ దృష్టికి జిల్లా సమస్యలను తీసుకువచ్చామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి ఇంటికి ఒక వ్యాపారవేత్తను తయారు చేయాలనే సంకల్పంతో అడుగులు వేస్తోందన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాధిక మాట్లాడుతూ, ఎస్సీలకు అందిస్తున్న పథకాలపై చైర్మన్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారన్నారు. వారి సూచనల మేరకు కార్యాచరణ ప్రణాళికను తయారు చేసుకొని ముందుకు వెళ్తామని తెలిపారు.

### వేసవిలో నీటి కొరత లేకుండా...

## చూడండి: ఎమ్మెల్యే రాజు



మడకశిర (అనంతభూమి): వేసవిలో నియోజకవర్గంలోని పట్టణం,గ్రామంలో ఎక్కడ కూడా నీటి సమస్య ఎదురవ్వకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు పేర్కొన్నారు. మడకశిర రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం ఆవరణంలో మడకశిర నియోజకవర్గం లోని మండల పరిషత్ అధికారులు, గ్రామీణ నీటి సరఫరా విభాగం, శ్రీరామ్ రెడ్డి త్రాగునీటి విభాగం, ఈవోపీఆర్డీలు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ వేసవిలో ఏ గ్రామంలో కూడా త్రాగునీటి సమస్య రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలియజేశారు. ప్రస్తుతం గ్రామాలలో ఎన్ని బోర్లు ఉన్నాయి బోర్లు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అన్నది అడిగి తెలుసుకున్నారు. వేసవికాలం కాబట్టి భూగర్భ జలాలు అడుగంటి పోతుంటాయి కావున ఆ బోర్లకు అదనపు పైపులు ఏర్పాటు చేయించాలని తెలియజేశారు. ఎక్కడైనా మంచినీటి పైప్ లైన్లు దెబ్బతిన్న వాటిని వెంటనే మరమ్మతులు చేయించి నీరు లీకేజీ అయ్యి కలుషితం కాకుండా చూడాలని తెలియజేశారు. గ్రామాలలో నీరు వృధా కాకుండా కొళాయిలు కూడా ఏర్పాటు చేయాలని తెలియజేశారు. శ్రీరామ్ రెడ్డి త్రాగునీరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు అందేవిధంగా చూడాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఎక్కడైనా స్టార్టర్లు, మోటర్లు కాలిపోతే వాటిని 24 గంటల లోపల మరమ్మతులు చేయించి నీటి సమస్య లేకుండా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు నియోజకవర్గంలో పలు తాగునీటి పథకాలకు విద్యుత్ సమస్య అధికంగా ఉందని కావున అందుకు ప్రత్యేక విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొనిపోవడంతో వెంటనే అక్కడ ఉన్న విద్యుత్ శాఖ అధికారితో పరిష్కరించాలని చెప్పడంతో అలాంటి వాటిని గుర్తించి అక్కడ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తానని పేర్కొన్నారు. త్రాగు నీటి కోసం ప్రభుత్వం నిధులు కేటాయిస్తే ఆ నిధులను త్రాగునీటి కోసమే వెచ్చించాలని ఇతరత్ర వాటికి వెచ్చించరాదని తెలియజేశారు. ఎక్కడైనా తాగునీటి సమస్య పరిష్కారానికి కావలసిన నిధులు ఇతర సౌకర్యాల కోసం తాను రాష్ట్రస్థాయి అధికారులతో మాట్లాడి అందుకు సంబంధించిన నిధులు తీసుకువస్తానని తెలియజేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, పంచాయితీరాజ్ డి.ఈ.వెంకటేశులు ఆర్డబ్ల్యూ డి ఈ మనునాయక్, శ్రీరామ్ రెడ్డి డ్రింకింగ్ వాటర్ డి.ఈ. శిరీష విద్యుత్ శాఖ ఏడిఇ రఘు, ఐదు మండలానికి ఎంపీడీవోలు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈ లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుడు నష్టపోకుండా విధి నిర్వహణ

- సకాలంలో సేవలందించడానికి నిత్యం వందల కిలోమీటర్ల ప్రయాణం
- ఆరోగ్యం సహకరించకపోయినా, ఏ ఒక్క చోట కూడా రాజీ పడకుండా వృత్తి ధర్మం
- పెట్రోలు బంకుల్లో తేడాలు ఉంటే కఠిన చర్యలు
- తూనికలు కొలతల శాఖ (లీగల్ మెట్రాలజీ) అసిస్టెంట్ కంట్రోలర్ పగడాల సుధాకర్



అనంతపురం (అనంతభూమి): వినియోగదారుడు నష్టపోకుండా ఉండడం కోసం చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తున్నానని తూనికలు కొలతల శాఖ (లీగల్ మెట్రాలజీ) అసిస్టెంట్ కంట్రోలర్ పగడాల సుధాకర్ పేర్కొన్నారు. పెట్రోల్ బంకుల్లో కొలతల్లో తేడాలు ఉంటే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. తమ శాఖ అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు అందరూ కూడా వినియోగదారుల శ్రేయస్సు ముఖ్యమని భావించి అంకితభావంతో పనిచేస్తున్నారని ఆయన అన్నారు. అనంతపురం జిల్లాలో బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి విధినిర్వహణలో ఎక్కడ కూడా రాజీ పడకుండా పనిచేస్తున్నామని అన్నారు. వినియోగదారులకు కొలతలు మరియు తూనికల్లో ఎక్కడైనా మోసం జరుగుతోందని తెలిస్తే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఆరోగ్యం సహకరించకపోయినా కూడా డీలర్లకు మరియు వినియోగదారులకు సకాలంలో సేవలు అందించాలని, ఎక్కడా కూడా జాప్యం జరగకూడదని ఉద్దేశంతో నిత్యం వందల కిలోమీటర్లు ప్రయాణం చేసి విధులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఎక్కడైనా పెట్రోల్ బంకుల్లో అవకతవకలు జరుగుతుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. తూనికలు, కొలతల్లో తేడాలు లేకుండా చూడడమే తమ విధి అని ఆయన పేర్కొన్నారు. తాను ఉద్యోగంలో చేరకముందు వినియోగదారుడుగా చాలా చోట్ల మోసానికి గురయ్యానని, మోసానికి గురైనప్పుడు వినియోగదారుడు పడే బాధ తనకు ప్రత్యక్షంగా తెలుసునని అన్నారు. అందుచేత వినియోగదారుడు ఎక్కడ కూడా మోసానికి గురి కాకుండా, విధి నిర్వహణలో ఎక్కడ ఎక్కడ రాజీ పడకుండా పనిచేస్తున్నట్లు తెలిపారు. పెట్రోల్ బంకుల్లో తేడాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని మరి మరి గుర్తు చేశారు.

# రాయదుర్గం రైల్వే స్టేషన్ లో సౌకర్యాలు కల్పించండి

- రైల్వే డి ఆర్ ఎం కు కాలవ విజ్ఞప్తి

రాయదుర్గం( అనంతభూమి):- రాయదుర్గం రైల్వేస్టేషనులో మౌలిక సౌకర్యాలు కల్పించాలని హుబ్లీ డివిజన్ రైల్వే మేనేజరు బేలా మీనాకు ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. హుబ్లీలోని డివిజన్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఆమెను కలిసి వివిధ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. రాయదుర్గం రైల్వే స్టేషన్ కొత్త భవనంలో కనీస వసతుల కల్పనకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రయాణికుల విశ్రాంతి భవనాన్ని విస్తరించాలని, తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని విన్నవించారు. ప్రయాణికులకు 24గంటలు సమాచారం అందేలా వ్యవస్థ మెరుగు పర్చాలని , సమాచార బోర్డులో రైళ్ల రాకపోకల సమగ్ర వివరాలు పొందుపర్చాలన్నారు. రైళ్లు ఆగినప్పుడు కోచ్ పొజిషన్ తెలియచేసే ఎలక్ట్రానిక్ బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రైల్వే క్యాటరింగ్ ద్వారా అల్పాహారం వసతులు, రాయదుర్గం పట్టణ పరిధిలో రైల్వే ట్రాక్ కు ఇరువైపులా పశు వుల నియంత్రికలు ఏర్పాటు చేయాలని కోరానన్నారు. కోవిడ్ సమయంలో రద్దైన తిరుపతి- కదిరిదేవరపల్లి రైలును ప్రస్తుతం గుంతకల్లు వరకే పరిమితం చేశారని, దీన్ని తిరిగి రాయదుర్గం, బళ్ళారి మీదుగా పునరుద్ధరించాలని కోరానన్నారు. అలాగే హొస్పెట్ నుండి బెంగళూరు మధ్య నడుస్తున్న రైలును పునరుద్ధరించాలన్నారు. రాయదుర్గం మీదుగా వెళుతున్న యస్వంతపూర్ - టాటానగర్, మైసూరు - టాటానగర్, యస్వంతపూర్ - జైపూర్ రైళ్లను రాయదుర్గం స్టేషన్లో ఆపాలని కోరామన్నారు. బళ్ళారి నుండి రాయదుర్గం, కళ్యాణదుర్గం మధ్య ప్రత్యేక డెమో ట్రైన్ నడపాలని విన్నవించామన్నారు. హైద్రాబాద్, సికిందరబాద్ నుండి మైసూరు, బెంగళూరు, మంగళూరు వరకు కొత్త రైళ్లు నడపాలని కోరినట్లు కాలవ వివరించారు.



### మడకశిర మున్సిపల్ బడ్జెట్‌కు...

## కౌన్సిల్ ఆమోదం

- 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.9.10 కోట్లకు పెరిగిన మున్సిపల్ బడ్జెట్



మడకశిర(అనంతభూమి): మడకశిర మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం మున్సిపల్ బడ్జెట్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీనరసమ్మ అధ్యక్షత వహించారు. ఈ ప్రత్యేక సమావేశంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మున్సిపల్ బడ్జెట్ ను రూ.9,10, 88,818 ప్రతిపాదించారు. గత ఆర్థిక సంవత్సరంలో మున్సిపల్ బడ్జెట్ ను రూ.8, 25,36, 607 ప్రతిపాదించారు. అయితే ఈ ఏడాది మున్సిపల్ బడ్జెట్ రూ. 9, 10,88,818 పెరిగింది. కౌన్సిల్ సమావేశంలో ప్రవేశ పెట్టిన మున్సిపల్ బడ్జెట్ పై సభ్యులు చర్చించారు. ఆతర్వాత బడ్జెట్ కు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ నరసమ్మ మాట్లాడుతూ ఈ బడ్జెట్ మున్సిపాలిటీ అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తుందని తెలిపారు. ఈ నిధులతో మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రంగస్వామి మాట్లాడుతూ మున్సిపాలిటీ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ఈ బడ్జెట్ లో ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు అభివృద్ధి పనులు కూడా చేపడుతామని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, వైస్ చైర్ పర్సన్ వెంకటలక్ష్మమ్మ, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు , అధికారులు పాల్గొన్నారు.

### రాయితీ బ్యాంకు రుణాలకు...

## ఇంటర్వ్యూలు



ఓబుళదేవరచెరువు(అనంతభూమి): బీసీ కార్పొరేషన్ నుంచి రాయితీ రుణాలు పొందేందుకు దరఖాస్తు చేసుకున్న యువతి, యువకులకు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్, ఎంపీపీ తుమ్మల పర్వీన్ భాను పరిరక్షణలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. రాయితీ రుణాల కోసం లబ్ధిదారులు ఎంచు కొన్న యూనిట్ సంబంధించి అనుభవం, విద్యా అర్హత పత్రాలను అధికారులు పరిశీలించారు. బ్యాంకు రుణాల కోసం 327 మంది దరఖాస్తు చేసుకోగా, 172 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గౌనివారి పల్లి ఏపీజీబీ, కొండకమర్ల ఏపీజీబీ బ్యాంకు మేనేజర్లు, మండల పరిషత్ కార్యాలయ సీనియర్ నాయకులు పద్మనాభ రెడ్డి, ఏఓ వెంకటరమణ నాయక్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

### మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన...

## చౌళూరు మధుమతి రెడ్డి



హిందూపురం (అనంత భూమి) : స్థానిక నియోజక వర్గం వైసిపి నాయకురాలు చౌళూరు మధుమతి రెడ్డి తిరుపతి నందు మాజీ మంత్రి పెద్దాయన పెద్దిరెడ్డి రెడ్డి రామచంద్ర రెడ్డిని బుదవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కెనడా నుండి వచ్చిన తరువాత హిందూపురంలో జరుగుతున్న ప్రస్తుత రాజకీయ పరిస్థితుల గురించి చర్చించడం జరిగిందని ఆమె రాజకీయ సన్నిహితులు చెబుతున్నారు.

### పొలం పిలుస్తోంది కార్యక్రమంలో...

## వుస్ వ్యవసాయాధికారులు



పెనుకొండ (అనంత భూమి) : పెనుకొండ నియోజక వర్గం పరిగి మండలం కాలువపల్లి మరియు కొడిగెనహళ్లి-2 గ్రామాలలో ఏడిఏ అల్తాఫ్ అలీఖాన్ ఆద్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమానికి బుదవారం మండల వ్యవసాయ అధికారిణి విజయ భారతి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 11 అంకెల రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదును పర్యవేక్షించారు.ఈ గుర్తింపు సంఖ్య ఆధారంగా అన్ని రకాల ప్రభుత్వ పథకాలైన అన్నదాత సుఖీభవ, పి యం కిసాన్,పంట నష్ట పరిహారం, పంట బీమా మొదలగు అన్ని పథకాలు రైతులకు అందుతాయని తెలియజేశారు. ప్రతి ఒక్క రైతు ఆయా గ్రామంలోని రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి నమోదు చేసుకోవాలని తెలియజేశారు. దీని కొరకు రైతులు వారి వన్ బీ, ఆధార్ నంబరు మరియు ఆధార్ లింక్ అయినటువంటి మొబైల్ ఫోను తీసికొని సంబంధిత రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి తప్పక నమోదు చేయించుకోవాలని సూచించారు.ఈ విషయాన్ని తమ పరిధిలోని రైతులందరికీ తెలియజేసి, నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని రైతు సేవ కేంద్రం సిబ్బందిని ఆదేశించారు. అలాగే రాగి పంట సాగుపై అవగాహన కల్పించడం జరిగింది. రాగి పంటకు కనీస మద్దతు ధర రూ. 4290 లు ఒక క్వింటాలుకు ప్రభుత్వము కొనుగోలు చేయబడుతుందని రబీలో రాగి పంట వేసిన రైతులు తప్పక పంట నందు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు.అలాగే పట్టు పరిశ్రమ శాఖ అధికారి మాట్లాడుతూ తమ శాఖలో అమలవుతున్న అన్ని పథకాలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు మరియు ఆర్. యస్. కె సిబ్బంది పాల్గొన్నారు.

"సుస్థిరమైన ఇంధన ఎంపికలు మరియు కెరీర్ ఎంపికలు" పై...

## మిట్స్ విద్యార్థులకుఅవగాహన కార్యక్రమం




మదనపల్లె(అనంతభూమి ): సమీపం లోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్స్ లోని రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగము వారు "సుస్థిరమైన ఇంధన ఎంపికలు మరియు కెరీర్ ఎంపికలు" పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ మరియు ఫ్యాకల్టీ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ పి. ముత్తుకుమార్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ (ఐఐటి) తిరుపతి మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ స్థిరమైన ఇంధన పరిష్కారాలపై విలువైన అంతర్దృష్టులను అందించారు, పర్యావరణ అనుకూల భవిష్యత్తును రూపొందించడంలో సౌర, పవన మరియు బయో ఎనర్జీ వంటి పునరుత్పాదక ఇంధన వనరుల ప్రాముఖ్యతను ఆయన విద్యార్థులకు వివరించారు. ఇంధన రంగంలో అభివృద్ధి చెందుతున్న కెరీర్ అవకాశాలను కూడా ఆయన హైలైట్ చేశారు, ఈ అభివృద్ధి చెందుతున్న డొమైన్‌లో రాణించడానికి అవసరమైన నైపుణ్యాలు మరియు నైపుణ్యంపై విద్యార్థులకు మార్గనిర్దేశం ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు, స్థిరమైన శక్తిలో పరిశోధన మార్గాలు మరియు పరిశ్రమ ధోరణులపై చర్చలను ప్రోత్సహించారు.ప్రపంచ పర్యావరణ సవాళ్లను పరిష్కరించడంలో స్థిరమైన శక్తి యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. సౌర, పవన, బయో-ఎనర్జీ మరియు హైడ్రోజన్ ఆధారిత శక్తితో సహా వివిధ పునరుత్పాదక ఇంధన వనరులను ఆయన హైలైట్ చేశారు, సాంప్రదాయ శిలాజ ఇంధనాలను భర్తీ చేయడానికి మరియు కార్బన్ పాదముద్రలను తగ్గించడానికి వాటి సామర్థ్యాన్ని నొక్కి చెప్పారు. కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పీ. రామనాథన్, డీన్ ఆర్ %ఱ% డి డాక్టర్ తులసీరామ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ పై...

## నేడు సిపిఎం నిరసన

- పార్టీ మండల కార్యదర్శిగా కామ్రేడ్ రంగప్ప ఎన్నిక



పెనుకొండ (అనంతభూమి) :పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో బుధవారం కొండా వెంకటేష్ అధ్యక్షతన పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నూతన మండల కార్యదర్శి వడ్డే రంగప్ప మాట్లాడుతూ పార్టీ జిల్లా కమిటీ పిలుపుమేరకు గురువారం నిరసన వ్యక్తం చేయడం జరుగుతుందని కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల రాష్ట్రం తో పాటు జిల్లాకు కూడా మోసం జరిగిందని పెద్దలకు రాయితీలు పేదలకు అప్పులు అన్న చందనంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఉపాధి హామీ పథకం పని దినాలు, కూలి రేట్లు పెంచాలి ఆహార సబ్సిడీ లో వ్యవసాయ నిధులు పెంచాలి, తదితర ప్రజా శ్రేయస్సు కొరకు నేడు నిరసన జరుగుతుందనీ ఈ నిరసన కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పేర్కొన్నారు. గత రెండు రోజులు క్రితం నిర్వహించిన సమావేశంలో సిపిఎం పార్టీ రాష్ట్ర మరియు జిల్లా నాయకులు సమక్షంలో స్థానిక పార్టీ శాఖలో జరిగిన సభ్యుల సమావేశంలో సభ్యుల ఏకాభిప్రాయం మేరకు నన్ను మండల పార్టీ కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు రాష్ట్ర జిల్లా నాయకులతో పాటు స్థానిక పార్టీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీ నా మీద పెట్టుకున్న విశ్వాసం మేరకు రాబోవు కాలంలో పార్టీ విస్తరణ పెంచడానికి మండలంలోని చేనేత కార్మికులు,ఉపాధి కూలీలు భవన నిర్మాణ కార్మికులు రైతాంగ సమస్యల పరిష్కారం మీద శక్తి వంచన కృషి చేస్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు హనుమయ్య, కొండా వెంకటేష్, మాబు, రామకృష్ణ,నాగభూషణ, నాగరాజు,శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాల అమలలో...

## కూటమి ప్రభుత్వం విఫలం

- డిసిసి అధ్యక్షులు యం.యచ్.ఇనాయతుల్లా కదిరి కాంగ్రెస్ నాయకులతో కలిసి డిమాండ్



హిందూపురం (అనంత భూమి): శ్రీ సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు యం.యచ్ ఇనాయతుల్లా ముఖ్య అతిథిగా బుధవారం కదిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చిలమత్తూరు మోహన్ గాంధీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యం.యచ్.ఇనాయతుల్లా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు 9 నెలలు గడుస్తున్నా సూపర్ సిక్స్ పథకాల హామీలు అమలు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు రూ.20వేలు ఇస్తాం అన్నారు. తల్లికి వందనం కింద ప్రతి బిడ్డకు రూ.15 వేలు ఇస్తాం అన్నారు. ఎంత మంది బిడ్డలు ఉంటే అందరికీ అన్నారు. ఈనాటికి విధివిధానాలు తయారు చేయలేదు. మహిళలకు మహాశక్తి పథకం కింద ప్రతి నెల రూ.1500 లు అన్నారు. ఇప్పటికీ దీని గురించి ప్రస్తావన లేదు. నిరుద్యోగ భృతి కింద రూ.3 వేలు ఇస్తామని మోసం చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేదంటే పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రజా పోరాటానికి సిద్ధమవుతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. చిలమత్తూరు మోహన్ గాంధీ మాట్లాడుతూ పక్క రాష్ట్రాల్లో అమలు చేస్తున్న మహిళలకు ఉచిత ప్రయాణం పథకం మన రాష్ట్రంలో మాత్రం అమలు చేయడం లేదు. ప్రతి నెల కేవలం రూ.350 కోట్లు ఖర్చు అయ్యే ఈ పథకానికి కూడా 9 నెలలుగా దిక్కులేదు. సూపర్ సిక్స్ అమలు చేయండి అంటే గత ప్రభుత్వం అప్పులు చేసింది అంటున్నారు. మరి ఎన్నికల్లో హామీలు ఇచ్చేటప్పుడు తెలియదా యని ప్రశ్నించారు.ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తది తరులు పాల్గోన్నారు.

## దీక్ష విరమించిన శివభక్తులు



రాప్తాడు, (అనంతభూమి) : శివ మంత్రం పట్ల ఆసక్తి, నిబద్ధత, అంకితభావంతో శివమాల ధరించిన రాప్తాడుకు చెందిన భక్తులు 41 రోజుల తర్వాత దీక్ష విరమించారు. గురుస్వాములు చిట్రా నాగేంద్ర, పామల్ల రామచంద్ర, గొరవ శివయ్య, తలారి శివ ఆధ్వర్యంలో 45 మంది శివ మాలధారులు ఇరుముడి కట్టుకుని శ్రీశైల మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు వెళ్లారు.

జె ఎన్.టి.యూ అభివృద్ధికి...

## తోడ్పాటునందిస్తాం

- ఎస్వీఐటీ ఎండీ రమాకాంత్ రెడ్డి
- వీసీ హెచ్. సుదర్శనరావుకు సన్మానం



రాప్తాడు, (అనంతభూమి): అనంతపురం జె.ఎన్.టి.యూ అభివృద్ధికి తమవంతు తోడ్పాటు నందిస్తామని ఎస్వీఐటీ ఇంజినీరింగ్ కళాశాల ఎండీ వెన్నపూస రమాకాంత్ రెడ్డి అన్నారు. జె.ఎన్.టి.యూ వైస్ ఛాన్సలర్ గా నియమితులై పదవీ బాధ్యతలు తీసుకున్న ప్రొఫెసర్ డాక్టర్ హెచ్.సుదర్శనరావును బుధవారం ఎస్వీఐటీ ప్రతినిధులు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించారు. విద్యారంగంలో సాంకేతికంగా ఎంతో మంది విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దిన అనంతపురం జెఎన్టీయూలో విద్యనభ్యసించి ఇక్కడే ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తించిన ప్రొఫెసర్ డాక్టర్ హెచ్.సుదర్శన్ రావుకు రెగ్యులర్ విసిగా అవకాశం దక్కడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.విజయబాస్కర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వెన్నపూస శివారెడ్డి, ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ హిమసాగర్ తదితరులు ఉన్నారు.

# జిల్లాలో 20 సూత్రాల అమలు పటిష్టంగా నిర్వహించాలి

: జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ - వికసిత్ భారత్, స్వర్ణాంధ్రే ధ్యేయం! - 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్

- చిత్రావతి నది సుంద్రీకరణ పనులు త్వరితగతిన చేపట్టాలి : స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి




పుట్టపర్తి, (అనంతభూమి): : వికసిత భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో భాగంగా.. జిల్లాలో 20 సూత్రాల కార్యక్రమాలను అత్యంత పటిష్టంగా నిర్వహించాలని.. జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాల్ నందు, జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, ఎమ్మెల్యే సింధూర రెడ్డి లతో కలిసి జిల్లాలో 20 సూత్రాల కార్యక్రమం అమలుపై వివిధ శాఖల అధికారులతో.. 20 సూత్రాల కార్యక్రమ చైర్మన్ లంకా దినకర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రాయోజిత పథకాలు, వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలలో జిల్లలో జరిగిన పురోగతిపై సమీక్షించడం జరిగిందన్నారు. ప్రధానంగా ఈ సమీక్షలో... వికసిత భారత్, స్వర్ణాంధ్ర ప్రదేశ్ ఏ2047 లక్ష్య సాధనలో చేపడుతున్న కార్యక్రమాల అమలు తీరుపై సమీక్షించడం జరిగిందన్నారు. స్వర్ణాంధ్ర సాధనలో భాగంగా జిల్లాలో ప్రధానంగా చేపడుతున్న... 10 అంశాలైన సమీక్షించడం జరిగింది. అంతేకాకుండాఉపాధి హామీ, జల్ జీవన్ మిషన్, అమృత్ పథకం, పీఎం ఆవాస్ యోజన, టీడ్కో గృహాలు, పీఎం సూర్య ఘర్ పథకం, పీఎం కుసుమ్ వ్యవసాయానికి విద్యుత్ అందించే పథకం, అలాగే కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న యూరియా సబ్సిడీ అలాగే జాతీయ ఆహార భద్రత పథకం, యోజన తదితర అంశాలపై చైర్మన్ సమగ్రంగా సమీక్షించారు

జిల్లాలో ప్రధానంగా వ్యవసాయ అనుబంధ రంగాలైన ఉద్యాన పంటల సాగుకు జిల్లాలో అపారమైన వనరులు పుష్కలంగా ఉన్నాయని. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా గత ఐదేళ్లలో చేపట్టిన పనులకు గాను.. సిమెంట్ కొనుగోలుపై పక్కాగా సోషల్ ఆడిట్ నిర్వహించాలని.. చైర్మన్ తెలిపారన్నారు. సమీక్ష అనంతరం పత్రిక సమావేశంలో 20 సూత్రాలు అమలు కమిటీ చైర్మన్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గారి సంకల్పం వికాసితభారత్ 2047 - ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ధ్యేయం స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంతో నిర్వహించే కార్యాచరణ ద్వారానే సత్యసాయి జిల్లా పరిధిలోని ఇప్పుడున్న సవాళ్లను అధిగమించి విజయవంతంగా " వికసిత సత్యసాయి జిల్లా " గా రూపుదిద్దవచ్చు అనే లక్ష్యంతో సమీక్ష జరిగింది.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి నేతృత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు ప్రతి గ్రామంలోని ప్రతి కుటుంబానికి జిల్లాలో 3 దీర్ఘకాలిక నీటి వనరులు ( చిత్రావతి బ్యాలన్సింగ్ రిజర్వాయర్, గొల్లపల్లి రిజర్వాయర్ మరియు పీబీఆర్ డ్యామ్ ) ద్వార 32 మండలాలకు కుళాయి ద్వార సురక్షిత త్రాగు నీరు ఇచ్చే లక్ష్యంతో సవరించిన డీపీఆర్ తో జల్ జీవన్ మిషన్ అమలు చేయడానికి నిర్ణయం తీసుకున్నారు, జిల్లా కోసం గత 5 సంవత్సరాల అస్తవ్యస్త విధానాలతో కాకుండా వనరుల సద్వినియోగం అయ్యే విధంగా స్పష్టమైన ప్రణాళిక తయారు చేయాలని అధికారులకు సూచన ఇవ్వడం జరిగింది.గ్రామీణ సడక్ యోజన " కింద గ్రామాలలో రహదారుల నిర్మాణ పనులు వేగంగా జరగాల్సినటువంటి అవసరం ఉందని అధికారుల దృష్టికి తేవడం జరిగింది, 2019-20 నుండి ఇంకా దీర్ఘాకాలంగా ముగిలిపోయిన పాత పనులు మిగిలి ఉంటే త్వరగా పూర్తి చేయాలని తెలపడం జరిగింది . ఇప్పటివరకు అనుసంధానం కానీ గ్రామీణ రహదారులకు సంబంధించి జిల్లాలో 2024 - 25 సంబంధించిన 395.15 కిలోమీటర్ల పనులకు సంబందిచి 245.64 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనల పురోగతి పైన సమీక్ష జరిగింది. జిల్లాలో స్వయం సేవ గ్రూపులలోని మహిళలను లక్షాధికారులుగా తీర్చిదిద్దాలనే " లాక్ పతి దీదీ" లుగా 98,715 గుర్తించగా, నిర్దేశించిన లక్ష్యంని వేగంగా అందుకోవాలని ఆదేశించడం జరిగింది. మొత్తం 6 డ్రోన్లను పైలట్ ప్రాజెక్ట్ క్రింద జిల్లాలో స్వయం సహాయక గ్రూపులకు శిక్షణ ఇవ్వడం ద్వారా చిన్న, సన్నకారుల రైతులకు లబ్ధి చేకూర్చే విధంగా డ్రోనుల వినియోగానికి అవకాశం కల్పించడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం డ్రోనుల పైన సబ్సిడీ ఇస్తుంది. పీఎంఏవై అర్బన్ క్రింద జిల్లాలో కేటాయించిన 66,393 గృహలకు, పూర్తి అయినవి 24,501 మాత్రమే. అలాగే పీఎంఏవై గ్రామిణ్ 5,576 లో గ్రౌండ్ అయినవి 611 మాత్రమే. అయితే నివాసయోగ్యమైన మౌలిక సదుపాయాల కల్పన లేక లబ్దిదారులు ఇబ్బంది పడుతున్నారు, మౌలిక సదుపాయాల కల్పనకు వెంటనే చర్యలను తీసుకోవాలని అధికారులకు ఆదేశించడం జరిగింది. 2019 - 24 మధ్య నాటి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 2019 ముందు కేటాయించిన ఎన్టీఆర్ హౌసింగ్ లబ్దిదారుల దయనీయ పరిస్థితి పైన నివేదిక కోరడం అయినది, అవి పూర్తి చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నామని అధికారులను కోరడమైనది . 2019 - 24 మధ్య పాలన నిర్లక్ష్యం వల్ల జిల్లాలో 27,368 టిడ్కో గృహాలలో 2,304 గృహాలు పూర్తి అయినట్లు మరియు మౌలికసదుపాయాల కల్పనలో అలసత్వం కనబడుతున్నది, లబ్ధిదారులకు చేతికి అందింది మరియు నివాసం ఉంటున్నవారు చాలా తక్కువగా ఉండడం భాదాకరం. జిల్లాలో పట్టణాలలో ప్రతి ఇంటికి సురక్షిత త్రాగు నీటి సరఫరా కోసం, ఎస్టీపీ కోసం, వాటర్ పంపింగ్ కోసం మరియు సీవరేజ్ లైన్ కోసం అమృత్ 1.0 క్రింద 2017లో హిందూపూర్ కు కేటాయించిన నీటి సప్లై అభివృద్ధి పనులకు సంబంధించిన 194 కోట్ల నిధుల పనులలో ఇప్పటివరకు 149.50 కోట్లు ఖర్చు చేసి అర్ధాంతరంగా కాంట్రాక్టరును 2023లో రద్దు చేసి నిర్వహణ భాధ్యతను మున్సిపాలిటీకి అప్పచెప్పిన అనంతరం పనులలో పురోగతి లేదు. ధర్మవరం మున్సిపాలిటీలోని 33,34,35,36 %ఱ% 37 వార్డులకు సంబంధించిన 11.18 కోట్ల అంచన వ్యయంతో మొదలు పెట్టిన పనులకు ఇప్పటివరకు చేసిన వ్యయం 3.04 కోట్లు మాత్రమే. అలాగే 2017లో తడి చెత్త నిర్వహణ కోసం ధర్మవరం మున్సిపాలిటీకి కేటాయించిన 29.60 కోట్ల పనులు, హిందూపురం మున్సిపాలిటీ కోసం కేటాయించిన 77.98 కోట్ల పనులు అడుగు ముందు పడలేదు . ఈ పరిస్థితులకు కారణం మున్సిపల్ కార్పొరేషన్ నిధులు 2019 - 25 మధ్య సీ ఎఫ్ ఏం ఎస్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం లాగేసుకోవడమే ప్రధాన కారణం.ఇప్పుడు జిల్లాలో అమృత్ 2.0 క్రింద దాద్దపు 203 కోట్ల రూపాయిల ప్రతిపాదనలు తయారు చేశారు. ఇంత దారుణమైన పరిస్థితులకు కారణం గడచిన 5 సంవత్సరాల అస్తవ్యస్థ విధానాలు. ఇప్పుడు అమృత్ 2.0 క్రింద నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధులు సద్వినియోగపరిచి గతంలో పూర్తికాని పనులను పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. పీఎం సూర్య ఘర్ పథకం అమలులో వేగం పెంచాలి, ఈపథకం క్రింద కనిష్ఠంగా 30 వేలు, గరిష్టంగా 78 వేలు సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. స్వయం సేవ గ్రూపులతో అనుసంధానం అయ్యి నిర్దేశించిన లక్ష్యాలు అందుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ పథకం క్రింద మొత్తం 62,942 ( ఎస్సీ/ఎస్టీ లబ్ధిదారులను కలుపుకొని ) రిజిస్ట్రేషన్లు పూర్తి అయినా, ఇన్స్టాలేషన్ చాలా మందగమనంగా కేవలం 94 మాత్రమే అయ్యాయి, ఎస్సీ/ఎస్టీ కేటగిరీ వర్గాల పైన ప్రత్యేక దృష్టి అవసరమని చెప్పడం జరిగింది . విద్యుత్ శాఖ వారు సెర్ప్, మెప్మా, మున్సిపల్ శాఖల వారితో సమన్వయంతో పని చేస్తేనే లక్ష్యాలు పూర్తి అవుతాయి కాబట్టి అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించడం జరిగింది.

**వ్యవసాయ రంగానికి సాయం :** పీఎం కుసుమ్ పథకం ద్వార నాణ్యమైన నిరంతరాయ వ్యవసాయ విద్యుశ్చక్తి సరఫర కోసం ప్రవేశపెట్టిన ఈ పథకం పురోగతి పైన ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగింది. గ్రిడ్ కి అనుసంధానం చేయగలిగే విధంగా భూసేకరణ వేగవంతం చేయాలని సూచించడం జరిగింది. రాష్ట్రంలో సకాలంలో ప్రభుత్వం స్పందించకపోవడం వల్ల పీఎం ఫసల్ బీమా యోజన ప్రయోజనం 2022 - 24 మధ్య నష్టపోయిన రైతులకు అందలేదు. 2024 అనంతరం భీమా ప్రీమియం చెల్లింపు సమాచారం రైతులకు సకాలంలో ఇచ్చే విధంగా కృషి చేస్తున్నట్లు అదికారులు తెలిపారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో 2,54,688 మంది రైతులు సంవత్సరానికి 6 వేలు కిసాన్ సమ్మాన్ నిధి సహాయం పొందుతున్నారు. ప్రతి యూరియా బ్యాగ్ పైన దాదాపు 2 వేలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది, జిల్లాకు 2024 - 2025 సంవత్సరం ఎరువుల కోసం కేంద్ర ప్రభుత్వం నుండి 68,976 మెట్రిక్ టన్నుల వినియోగం పైన 109 కోట్ల రూపాయిల సబ్సిడీ అందింది . " పీఎం కృషి సంచాయ్ యోజన" క్రింద డ్రిప్ ఇరిగేషన్ మరియు స్ప్రింక్లర్లను సబ్సిడీ పైన కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది, జిల్లాలో 9,314 హెక్టారులను 116% టార్గెట్ తో జిల్లా రాష్ట్రంలో 4వ స్థానం, దేశంలో 12వ స్థానం సాధించింది. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన " క్రింద సూక్ష్మ నీటి వనరుల ద్వారా - " వన్ డ్రాప్ - మోర్ క్రాప్ " సాధించి రైతులకు గరిష్ఠ లాభం సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుంది. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కోసం " ప్రకృతి సేద్యాన్ని " రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది, రైతులకు ప్రకృతి సేద్యం పైన ఉన్న తొలగించాలని అధికారులకు ఆదేశించడం జరిగింది. పీఎం విశ్వకర్మ యోజన ద్వారా కేంద్ర ప్రభుత్వం సహాయంతో 18 రకాల చేతి వృత్తుల వారికి నైపుణ్య శిక్షణ, 15 వేల రూపాయల విలువైన టూల్ కిట్ మరియు సబ్సిడీ వడ్డీ పైన బ్యాంకు రుణం కోసం జిల్లాలో 15,188 దరఖాస్తులు రాగా, 3,160 మందికి శిక్షణ పూర్తి అయ్యి 1,168 మందికి బ్యాంకుల నుండి రుణాలు ఆమోదం వచ్చాయి. పీఎం స్వనిధి క్రింద వీధి వ్యాపారులు కేంద్ర ప్రభుత్వం సహాయంతో జిల్లాలో 12,155 మంది మొదటి దఫా లబ్ధిదారులకు 10 వేల రూపాయల రుణం, 4,936 మంది రెండవ దఫా లబ్ధిదారులకు 20 వేల రూపాయల రుణం మరియు 1,043 మంది మూడవ దఫా లబ్ధిదారులకు 50 వేల రూపాయల రుణం వడ్డీ సబ్సిడీ మీద అందించడం జరిగింది. జాతీయ ఆహార భద్రత చట్టం క్రింద కేంద్రప్రభుత్వం 5,66,108 కార్డులకు లక్షల మందికి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన క్రింద కేంద్రప్రభుత్వం ప్రతి ఒక్కరికి 5 కేజీల ఉచిత బియ్యం ఇవ్వడం జరుగుతుంది. ఇందులో అంత్యోదయ కార్డులున్నాయి, వీరికి నెలకు 35 కేజీల బియ్యం ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. జిల్లాలో మొత్తం 2 లక్షల మంది జనాభాలో మంది లబ్దిదారులున్నారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా మేలురకం పశువుల సంతాన ఉత్పత్తి పెంచడం, ఆవులు , గేదెలను సబ్సిడీ పైన రుణాలు అందించడం ద్వారా పాల ఉత్పత్తి పెంచి గ్రామాలలో నివసించే వారికి అదనపు ఆదాయం చేకూర్చడానికి కేంద్ర ప్రభుత్వం సహాయం చేస్తుంది. రాయలసీమ టూరిజం సర్క్యూట్ క్రింద " లేపాక్షి - పెనుకొండ " ను పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి 39 కోట్లు స్వదేశీ దర్శన్ 2.0 క్రింద కేంద్ర ప్రభుత్వం సహాయం చేస్తుంది. మడకశిర వద్ద పర్యాటక మౌలికసదుపాయల కోసం 4.5 కోట్లు వెంకటాపురం దుర్గా దేవి దేవాలయం, దేవరయ్య స్వామి దేవాలయం అభివృద్ధి కోసం 2 కోట్లు, ముత్యాలమ్మ దేవాలయం అభివృద్ధి కోసం 1 కోటి చొప్పున కేటాయింపులు జరిగాయి. పరిశ్రమలు : బెంగుళూరు - హైదరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్ పరిధిలో 2019 ముందు ప్రభుత్వం చొరవ వల్ల కియా మోటర్స్ వారి కార్ల ఉత్పత్తి పరిశ్రమ ద్వారా వేలాది మందికి ఉద్యోగ ఉపాధి కల్పన జరిగింది, 2019 అనంతరం ప్రభుత్వ పాలన తీరు మరియు స్థానిక ప్రజాప్రతినిధుల ప్రవర్తనతో ఈ సంస్థ ప్రారంభించవలసిన అనుభంద సంస్థల స్థాపన చేయకపోవడం జిల్లాకు తీవ్ర నష్టం సంభవించింది. ప్రస్తుత ప్రభుత్వ పరిశ్రమల స్థాపన అనుకూల వాతావరణం ఉన్నందున వెంటనే అనుబంధ సంస్థల స్థాపన కోసం కార్యాచరణ తీసుకోవాలని ఆదేశించడం జరిగింది.ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం చొరవతో సోమందేపల్లి మండలం, గోరంట్ల వద్ద 500 ఎకరాల విస్తీర్ణంలో 600 కోట్ల పెట్టుబడితో 500 మందికి ప్రత్యక్ష ఉపాధి కల్పించే నేషనల్ అకాడమీ ఆఫ్ కష్టమ్స్, ఎక్సైజ్ %ఱ% నార్కొటిక్స్ సంస్థ మరియు 914 ఎకరాల విస్తీర్ణంలో 500 కోట్ల పెట్టుబడితో 450 మందికి ప్రత్యక్ష ఉపాధి కల్పించే భారత్ ఎలక్ట్రానిక్స్ వారి రాడార్ టెస్ట్ బెడ్ ఫెసిలిటీ %ఱ% మిసెల్ మ్యానుఫాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేయడం ద్వారా వేలాదిమందికి ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపాధి దొరుకుతుంది. గోరంట్ల మండలం పాలసముద్రం వద్ద 264 ఎకరాలలో 1500 మందికి ఉపాధి కల్పించే విధంగా 200 కోట్ల పెట్టుబడితో ఆంధ్రప్రదేశ్ ఏరోస్పేస్ %ఱ% డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ కోసం 2019 ముందు ప్రభుత్వం చర్యలు తీసుకున్నప్పటికీ, తరువాత వచ్చిన ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. అలాగే 2019 అనంతరం వీర వహాన్ ఉద్యోగ్ ప్రైవేట్ లిమిటెడ్ పరిస్థితి కోర్టు వరకు వెళ్లే పరిస్థితి తెచ్చిన పాలన 2024 వరకు చూశాం. 8,844 ఎకరాల లేపాక్షి నాలెడ్జి సిటీ ఇప్పటికీ ఈడీ అటాచ్మెంట్ అయ్యి ఉంది - ఈ పరిస్థితికి కారణం అందరికీ తెలిసిందే. ఇంకా ఇలా అనేక పరిశ్రమల ఏర్పాటుకు 2019 - 24 మధ్య అపరిపక్వ పాలన విధానాలు ఈ ప్రాంత ప్రజల ఉద్యోగ మరియు ఉపాధి పైన ప్రతికూల ప్రభావం పడింది. సత్యసాయి జిల్లాలో అవకాశాలు పుష్కలంగా ఉన్నా జరగాల్సినంత అభివృద్ధి, ఉపాధి లేదు. సక్రమమైన మార్గాలలో పారిశ్రామికీకరణ జరిపి జిల్లాలో ఉపాధి అవకాశాలు పెంచి జిల్లాను స్వర్ణాంధ్రలో భాగస్వామ్యం అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంతకుముందు సమీక్షలో స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ పుట్టపర్తి పట్టణం చిత్రావతి నదిని సుంద్రీకరణ పనులు చేపట్టాలని, అలాగే ఈ సంవత్సరం రాబోయే నవంబర్ నెలలో శ్రీ సత్య సాయి బాబా 100 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని. ఈ ఉత్సవాలను రాష్ట్రస్థాయిలో రాష్ట్ర పండగ గుర్తించాలని, అలాగే పుట్టపర్తి పట్టణమంతా సిసి రోడ్లతో ఉండాలని తెలిపారురాయలసీమ టూరిజం సర్క్యూట్ అభివృద్ధి చేయడానికి నిధుల అవసరమని కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఓ విజయ్ కుమార్, %ఇఎఖ% పిడి విజయ ప్రసాద్, ఎస్సీ ఆర్డబ్ల్యూఎస్ మల్లికార్జున, హౌసింగ్ పీడీ వెంకట నారాయణ రెడ్డి, డి ఆర్ డి పి డి నరసయ్య, పరిశ్రమ శాఖ జీఎం నాగరాజు, మెప్మా పీడీ విశ్వ జ్యోతి, టూరిజం శాఖ అధికారి జయ కుమార్, ఏపీఎంఐపి పిడి సుదర్శన్, అగ్రికల్చర్ అధికారి సుబ్బారావు, ఎస్ సి పి ఆర్ మురళీమోహన్, పరిశ్రమల శాఖ జోనల్ మేనేజర్ సోనీ సహాని, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద, టిడ్కో అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, సంప్రదాయతర ఇంధన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Editor, Publisher, Printer & Owned by K. Anil Kumar Reddy, Printed at AMARAVATHI PRINTERS, D.No.28/5/243, Housing Board Colony, Ananthapuramu-515001. A.P.
Published at D.No.12/1/456, Ashok Nagar, Ananthapuramu District-515001. Andhra Pradesh,
Editor K. Anil Kumar Reddy. RNI No.APTEL/2011/37272 Cell : 8143666346 Email : anananthabhoomi2014@ gmail.com